సాక్షి 24|7

కామారెడ్డి

ఆదివారం 27-8-2017



సదాశివనగర్‌లో వాడిపోయిన పత్తి

వాడిపోతోంది

తెల్లబంగారానికి తెగులు!

- వందలాది ఎకరాల్లో పంటకు నష్టం
- పూత దశలో చేజారుతున్న పత్తి
- ఆందోళన చెందుతున్న రైతులు
- వాతావరణంలో మార్పులే కారణమంటున్న అధికారులు

సిరులు కురిపిస్తుందనుకున్న తెల్లబంగారం పంట తెగులు బారిన పడడంతో రైతన్నకు దిగులు పట్టుకుంది. కళ్లముందే వాడిపోతున్న పంటను చూసి ఆందోళన చెందుతున్నాడు. కాగా వాతావరణంలో మార్పులతోనే పత్తి పంటకు నష్టం జరుగుతోందని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. వారంపాటు ఎండలు కాస్తే పంట కోలుకుంటుందని చెబుతున్నారు.

సదాశివనగర్(ఎల్లారెడ్డి)

- వివరాలు 2లో▸



కామారెడ్డిలో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహం

కొలువైన గణపయ్య

విశేషం...

భక్తుల పూజలందుకోవడానికి దివినుంచి దిగివచ్చిన బొజ్జ గణపయ్య.. అందంగా ముస్తాబు చేసిన మండపాల్లో కొలువయ్యాడు. శుక్రవారం వినాయక చవితిని పురస్కరించుకుని ప్రజలు గణనాథుడి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. నవరాత్రుల్లో భాగంగా శనివారమూ పూజాదులు కొనసాగాయి.

- వివరాలు 7, 8, 9, 10లో▸

పండుగపూట విషాదం

అంతంపల్లి శివారులోని జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం వెనక నుంచి వచ్చిన కారు బైక్‌ను ఢీకొనడంతో ఇద్దరు మరణించారు. మృతులు తల్లి, కుమారులు. మృతురాలి భర్త, కూతురుకు తీవ్ర గాయాలయ్యాయి.

- భిక్కనూరు(కామారెడ్డి)

- వివరాలు 3లో▸



నాగిరెడ్డిపేట మండలంలోని నిమ్మన్‌కుంట వాగు దాటుతున్న పల్లెబోగడతండాకు చెందిన విద్యార్థులు



కల్యాణి గేట్ల ద్వారా పరుగులు తీస్తున్న వరదనీరు

కరుణించిన వరుణుడు

- జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు
- చెరువుల్లోకి చేరుతున్న నీరు
- పొంగిన వాగులు, వంకలు
- ప్రాజెక్టుల్లోకి ఇన్‌ఫ్లో..

సాక్షి, కామారెడ్డి:

వరుణుడు కరుణించడంతో వాగులు పొంగుతున్నాయి. జిల్లావ్యాప్తంగా శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు భారీ వర్షం కురిసింది. జిల్లాలో అత్యధికంగా రామారెడ్డిలో 11.6 సెం.మీ. వర్షపాతం నమోదైంది. సదాశివనగర్‌లో 10.7 సెం.మీ., లింగంపేటలో 9.8 సెం.మీ. వర్షం కురిసింది. జిల్లాలో సరాసరిన 6 సెంటీమీటర్ల వర్షం కురిసింది. పక్షం రోజులుగా అడపాదడపా వర్షాలు కరుస్తుండడంతో చెరువులు, కుంటలు కళకళలాడుతున్నాయి. కొన్ని చెరువులు

- మిగతా 2లో.. ▸

క్రమశిక్షణతో ముందుకెళ్తే విజయం తథ్యం

- ఎన్‌వైకే జిల్లా కోఆర్డినేటర్ రాంచందర్‌రావు
- జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధుల ప్రమాణస్వీకారం

కామారెడ్డి రూరల్:

పట్టుదల, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో ముందుకెళ్తే విజయం తథ్యమని ఎన్‌వైకే జిల్లా కోఆర్డినేటర్ రాంచందర్‌రావు పేర్కొన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని పట్టణంలోని రోటరీక్లబ్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడానికి కృషి చేయాలని అసోసియేషన్ సభ్యులకు సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుండాలన్నారు. రాజకీయాలకు తలొగ్గకుండా క్రీడా నైపుణ్యం ఉన్న వారినే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయాలన్నారు. అనంతరం అథ్లెటిక్స్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సాయిలు నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎం జైపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా శేర్ల రమేశ్, సెక్రెటరీగా అనిల్‌కుమార్, జాయింట్ సెక్రెటరీగా బాబా, కోశాధికారిగా శ్రీనివాస్, సభ్యులుగా దివ్య, సాయిలు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

రీజినల్ స్థాయి ఖోఖో మీట్ ప్రారంభం

- ఉత్సాహంగా పాల్గొన్న క్లస్టర్ల క్రీడాకారులు
- నిజాంసాగర్ నవోదయలో సందడి



ఖోఖో మీట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులు

నిజాంసాగర్(జుక్కల్) : కేంద్రీయ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో శనివారం నిజాంసాగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో రీజినల్ స్థాయి ఖోఖో మీట్ ప్రారంభమైంది. అండర్– 14, 17, 19 విభాగాల్లో బాల, బాలికలకు ఖోఖో పోటీలు నిర్వహిస్తున్నారు. కర్నూల్, కరీంనగర్, శ్రీకాకుళం, శిమోగా, బీజాపూర్, మాండ్య క్లస్టర్ల నుంచి 400 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సునందా గంగారెడ్డి, సర్పంచులు బేగరి రాజు, మణెమ్మ, తహసీల్దార్ నాగరాజుగౌడ్, ఎంపీడీవో రాములునాయక్, కోఅప్షన్‌సభ్యుడు అహ్మద్ హుస్సేన్, ప్రిన్సిపాల్ శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


ఖోఖోలో తలపడుతున్న జట్లు

కల్లుగీత వృత్తి రక్షణకోసం చట్టం చేయాలి

తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటిగౌడ్



భిక్కనూరు(కామారెడ్డి) : కల్లు గీత వృత్తి రక్షణ కై ప్రభుత్వం నూతన ఎక్సైజ్ పాలసీలో చట్టం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటిగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం భిక్కనూరు మండల కేంద్రంలో కల్లు గీత కార్మికుల సమావేశంల ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో కల్లు గీత వృత్తిని నమ్ముకుని 2 లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయని తెలంగాణ వచ్చి మూడేళ్ల దాటిన కల్లు గీత సంరక్షణ కోసం ప్రభుత్వం సమగ్రమైన చట్టాన్ని తయారు చేయలేదన్నారు. గీత కార్మికుల సంక్షేమం కోసం జరిగే పోరాటానికి మద్దతు ఇవ్వాలని కార్మికులను ఈకోరారు. ఈ సమావేశంలో కల్లు గీత కార్మిక సంఘం నాయకులు జీపీ నారాగౌడ్, సిద్ధాగౌడ్, గంగాగౌడ్, కనకాగౌడ్, స్వామిగౌడ్, రాజుగౌడ్, రామాగౌడ్‌లు పాల్గొన్నారు.

వాడిపోతోంది..


సదాశివనగర్ మండలంలో పత్తి పంటను పరిశీలిస్తున్న అధికారులు

సదాశివనగర్ :

పక్షం రోజులుగా అడపాదడపా వర్షాలు కురుస్తుండడంతో పత్తి పంటకు తెగులు సోకింది. దీంతో పంట వాడిపోతోంది. ఖరీఫ్‌లో జిల్లాలో 19,912 ఎకరాలలో పత్తిపంట సాగైంది. అప్పుడప్పుడు వర్షాలు కురియడంతో పంట ఏపుగా పెరిగింది. ఈసారి మంచి దిగబడి వస్తుందని రైతులు ఆశించారు. అయితే పదిరోజులుగా పంట వాడిపోతుండడం వారిని ఆందోళనకు గురి చేస్తోంది. ప్రస్తుతం పూత, కాయ దశలో ఉన్న పత్తి మొక్కలు వాడిపోయి కనిపిస్తున్నాయి. రెండు మూడు రోజులుగా తీవ్రత పెరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఎప్పుడూ ఇలా మొక్కలు వాడిపోలేదని రైతులు పేర్కొంటున్నారు. నెలలో పత్తి చేతికందుతుందనుకుంటున్న దశలో తెగులు సోకి సగానికి పైగా మొక్కలు ఎండిపోయాయన్నారు. వ్యవసాయ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, పంట రక్షణకు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతున్నారు.

పంటంత ఎండిపోయింది



గింత గోరం యెప్పుడుజూల్లేదు. మొత్తం సాళ్లు అంతే ఉన్నయ్. పంటంత ఎండిపోయింది. బాధ అనిపిస్తుంది. ఏం జెయ్యాన్నో అర్థం ఐతలేదు. ప్రభుత్వం మాకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలె. – పొగాకు బీరయ్య, రైతు, మర్కల్

20 ఎకరాల్లో ఇదే పరిస్థితి..



కౌలుకు తీసుకుని 20 ఎకరాల్లో పత్తి పంట వేసిన. ఎప్పుడు కనిపించని ఈ వింత రోగంతో పత్తి మొక్కలు మొత్తం వాడిపోతున్నాయి. అధికారులు పంటలను పరిశీలించి, రైతులను ఆదుకోవాలి.

–నాగేశ్వర్ రావు, రైతు, మర్కల్

చేన్లకు పోతే ఏడుపొస్తంది



అప్పులు తీసుకొచ్చి పత్తి ఏసినం. మొన్నటిదాక మంచిగనే ఉండె. ఏ రోగమొచ్చిందో ఏమో.. ఇప్పుడు చేతికొచ్చేటప్పుడు పూర్తిగా కరాబ్ అయితంది. చేన్లకుపోయి పంటను జూస్తె ఏడుపొస్తంది.

– మర్కంటి బీరయ్య, మర్కల్

వాతావరణ మార్పులతోనే..



వరుసగా వర్షాలు పడుతుండడంతో గాలిప్రసరణ లేకపోవడం, తేమ శాతం పెరగడంతో పత్తిపంట వాడిపోతోంది. ఇది తెగులు కాదు. వాతావరణ పరిస్థితుల ప్రభావమే.. వారం రోజుల పాటు వరుసగా ఎండలు కొడితే భూమిలో తేమశాతం తగ్గి పత్తి పంట ఎదిగే అవకాశం ఉంది. రైతులు ఆందోళన చెంది రకరకాల మందులను పిచికారి చేస్తున్నారు. మొక్కలు బలహీన పడకుండా ఉండేందుకు లీటరు నీటికి 10 గ్రాముల 19.19.19, మూడు గ్రాముల ఆగ్రోమిన్ మ్యాక్స్‌తో పాటు ఒక గ్రాము కార్బన్‌డిజం పౌడర్‌ను కలిపి పిచికారీ చేయాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బన్‌డిజమ్ కలిపి మొక్క మొదట్లో పోస్తే మంచి ఫలితం ఉంటుంది.

–నదీం ఉద్దీన్, మండల వ్యవసాయాధికారి, సదాశివనగర్

కరుణించిన వరుణుడు

▶మొదటిపేజీ తరువాయి

అలుగులు పారగా.. మరికొన్ని సగం వరకు నిండాయి.

ప్రాజెక్టులకు జలకళ..

నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. పోచారం ప్రాజెక్టులోకి లింగంపేట పెద్దవాగు ద్వారా 6,941 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వస్తుండగా ప్రధానకాలువ ద్వారా 125 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. కళ్యాణి ప్రాజెక్టులోకి 1,800 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా.. 3 వరద గేట్లను ఎత్తి 1,500 క్యూసెక్కుల నీటిని దిగువకు, 300 క్యూసెక్కుల నీటిని నిజాంసాగర్ కెనాల్‌కు వదులుతున్నారు. సింగితం రిజర్వాయర్‌లోకి వరద నీరు భారీగా వస్తుండడంతో మూడు గేట్లను ఎత్తి ప్రధానకాలువకు 2,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ చరిత్రలో ఇంతభారీగా నీటిని విడుదల చేయడం ఇదే మొదటిసారని అధికారులు తెలిపారు.

ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగుకు సకాలంలో వర్షాలు కురియక ఇబ్బందులు పడ్డ రైతులు.. శుక్రవారంరాత్రి కురిసిన భారీ వర్షంతో ఊరట చెందుతున్నారు. భూగర్భజలాలు వృద్ధి చెందితే రబీలోనైనా మంచి పంటలు పండుతాయని భావిస్తున్నారు.

జిల్లాలో శనివారం నమోదైన వర్షపాతం వివరాలు..

						బిచ్కుంద	4.8	భిక్కనూరు	3.9
						బాన్సువాడ	4.8	నస్రుల్లాబాద్	3.8
రామారెడ్డి	11.6	గాంధారి	8.0	జుక్కల్	5.8	పెద్దకొడప్‌గల్	4.3	మద్నూర్	3.6
సదాశివనగర్	10.7	ఎల్లారెడ్డి	6.9	తాడ్వాయి	5.2	కామారెడ్డి	4.2	బీబీపేట	2.4
మాచారెడ్డి	9.9	నాగిరెడ్డిపేట	6.5	దోమకొండ	5.2	బీర్కూర్	4.1		
లింగంపేట	9.8	నిజాంసాగర్	5.8	రాజంపేట	5.1	పిట్లం	4.0		

రూ. 11.40 లక్షల గంజాయి పట్టివేత


వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్

- 114 కిలోల గంజాయి స్వాధీనం
- ఇద్దరు పంజాబీ మహిళల అరెస్టు

నిజామాబాద్‌కల్చరల్(నిజామాబాద్‌అర్బన్): జిల్లా కేంద్రంలోని రైల్వే పోలీసులు శనివారం రూ. 11.40 లక్షల విలువ చేసే ఎండు గంజాయిని పట్టుకున్నారు. సికింద్రాబాద్ రైల్వే ఇన్‌స్పెక్టర్ కె.లక్ష్మణ్ శనివారం నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖట్నం నుంచి ముంబయికి దేవగిరి ఎక్స్‌ప్రెస్ రైల్‌లో ఇద్దరు మహిళలు 114 కిలోల ఎండు గంజాయిని తరలిస్తున్నారు. రైల్వే పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందడంతో వారి ఆదేశంతో నిజామాబాద్ రైల్వేస్టేషన్ ఎస్సై డి.సాయినాథ్ నిజామాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్న రైల్‌లో తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా తరలిస్తున్న 114 కిలోల గంజాయిని స్వా. దీనం చేసుకుని, పంజాబ్‌కు చెందిన ఇద్దరు చంద్రవళి, శివపతి అనే తల్లీకూతుళ్లను అరెస్టు చేశారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 11.40 లక్షలు ఉన్నట్లు ఇన్‌స్పెక్టర్ కె.లక్ష్మణ్ తెలిపారు. గంజాయిని నిందితులు చాకచక్యంగా 2 కిలోల చొప్పున 57 బ్యాగుల్లో ప్యాకింగ్ కవర్లలో పెట్టి ముంబయికి తరలిస్తున్నారని ఆయన తెలిపారు. గంజాయిని తరలిస్తున్న ఇద్దరు మహిళలు కేవలం కూలీలు మాత్రమేనని, అసలైన నిందితుల కోసం గాలిస్తున్నామని ఎస్సై చెప్పారు. సమావేశంలో నిజామాబాద్ రైల్వేస్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ సాయినాథ్, నిజామాబాద్ స్టేషన్ ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సరోజ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా కాలువ తవ్వకంపై ఫిర్యాదు

కమ్మర్‌పల్లి: మండలంలోని హాసాకొత్తూర్ పరిధిలోని పటేల్‌కుంట చెరువు నుంచి మోర్తాడ్ మండలం వడ్యాట్ గ్రామస్తులు అక్రమంగా కాలువ తవ్వకం చేపట్టడంపై స్థానిక గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్, ఎస్సైలకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. పటేల్‌కుంట శిఖం భూమి నుంచి వడ్యాట్ ఎర్రకుంట చెరువుకు నీళ్లను తీసుకెళ్లడానికి అక్రమంగా కాలువ తవ్వకం చేపడుతున్నారని విన్నవించారు. 2014లో ఇలాగే చేపడితే పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదు చేశారన్నారు. కోర్టు సమక్షంలో రాజీ కుదుర్చుకొని కాలువను పూడ్చేశారన్నారు. ప్రస్తుతం మళ్లీ అక్రమంగా కాలువ నిర్మాణం చేపడుతున్నారని పేర్కొన్నారు. చెరువు సరిహద్దు భూమి తమ గ్రామ పరిధిలోనిదేనని, సొంత పట్టా భూమి అని వివరించారు. కాలువ తవ్వకంతో తమ గ్రామస్తులకు నష్టం చేకూరుతుందని న్యాయం చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు వేంపల్లి కిషన్‌గౌడ్, కోశాధికారి ఏనుగు మోహన్‌రెడ్డి, లక్మ నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పండుగపూట విషాదం

- రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి
- బైక్‌ను వెనుక నుంచి ఢీకొన్న కారు
- తల్లి, కుమారుడి దుర్మరణం
- తండ్రి, కూతురుకు తీవ్రగాయాలు
- మృతురాలు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు

భిక్కనూరు(కామారెడ్డి): భిక్కనూరు మండలం అంతంపల్లి శివారులో జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి, కుమారుడు అక్కడికక్కడే మృతిచెందగా, మృతురాలి భర్త, కుమార్తె తీవ్ర గాయాల పాలయ్యారు. భిక్కనూరు ఎస్సై రాంబాబు కథనం ప్రకారం.. మెదక్ జిల్లా రామాయంపేట మండలం తొనిగండ్లకు చెందిన అమన్నగారి సురేష్, శారదలు దంపతులు. వీరిద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు. శారద భిక్కనూరు లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పని చేస్తుండగా, సురేష్ మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్‌లోని బామనయ్య తండాలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. వీరికి కుమారుడు శ్రీహిత్, కుమార్తె శ్రీనిధిలు ఉన్నారు. వీరు కామారెడ్డిలో నివాసం ఉంటున్నారు. శుక్రవారం వినాయక చవితి పండుగ కోసం కామారెడ్డి నుంచి తమ స్వగ్రామమైన మెదక్ జిల్లా రామాయంపేట మండలం తొనిగండ్లకు నలుగురు ద్విచక్రవాహనంపై బయల్దేరారు. అంతంపల్లి శివా రులోని చైతన్యనగర్ వద్ద జాతీయ రహదారిపై వెళ్తుండగా కామారెడ్డి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు వీరిని వేగంగా వెనుక నుంచి ఢీకొట్టింది. దీం తో ద్విచక్రవాహనం 70 మీటర్ల వరకు వెళ్లి రోడ్డు పక్కన పడింది. కారు కూడా ముందుకెళ్లి పక్కన ఉన్న గుంతలో పడింది. ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న శారద (41), ఆమె కుమారుడు శ్రీహిత్ (11) అక్కడికక్కడే మృతిచెందగా, భర్త సురేష్, కుమార్తె శ్రీనిధిలు తీవ్రగాయాలపాలయ్యారు. విషయం తెలుసుకున్న భిక్కనూరు ఎస్సై రాంబాబు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108లో కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ వీరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో కారు డ్రైవర్ ఫజల్ సలామ్‌కు కూడా గాయాలయ్యాయి. ఆయనను కూడా చికిత్స కోసం కామారెడ్డికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.


శారద మృతదేహం


శ్రీహిత్ మృతదేహం

ఇద్దరి ప్రాణాలను బలిగొన్న కారు

డ్రైవర్ అజాగ్రత్త, అతివేగం రెండు ప్రాణాలను బలితీసుకుంది. హైదరాబాద్‌కు చెందిన వారు కారులో వ్యక్తిగత పనుల నిమిత్తం మహారాష్ట్రకు వెళ్లారు. శుక్రవారం వేకువజామున తిరిగి హైదరాబాద్‌కు కారులో వస్తుండగా డ్రైవర్ ఫజల్ సలామ్ అజాగ్రత్తగా కారును నడుపుతూ ముందు వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందడగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. కారు వంద స్పీడ్ మీటర్ వద్ద ఆగిపోయిన విషయాన్ని గమనించిన స్థానికులు అతివేగమే ప్రాణాలను తీసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

వినాయక చవితి కోసం ఇంటికి వెళ్తూ..

భిక్కనూరు: సొంత ఊళ్లో వినాయక చవితి పండుగను చేసుకునేందుకు వెళ్తున్న ఆ కుటుంబంలో రోడ్డు ప్రమాదం విషాదాన్ని నింపింది. పండుగ రోజు పాయసం తినకుండానే ఇద్దరి ప్రాణాలు గాలిలో కలవగా, మరో ఇద్దరు మృత్యువుతో పోరాడుతున్నారు. ఈ ప్రమాదంలో తల్లి, కుమారుడు మృతి చెందగా, తండ్రి, కుమార్తెకు తీవ్రగాయాలపాలై చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాడుతున్నారు. బాన్సువాడకు చెందిన పెరుశెట్టివార్ శారద చిన్నతనం నుంచే చదువులో బ్రిలియంట్. 2001లో శారద ఎస్జీటీగా ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం పొందింది. 9 నెలల తర్వాత పరీక్ష రాసి స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించింది. ఆమె వివాహం మెదక్ జిల్లా రామాయంపేట మండలం తొనిగండ్లకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సురేష్‌తో 2006లో జరిగింది. వీరికి కుమారెడు శ్రీహిత్ (11), కుమార్తె శ్రీనిధిలు ఉన్నారు. శారద ఏడేళ్లుగా భిక్కనూరులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుండగా, ఆమె భర్త సురేష్ మెదక్ జిల్లా రామయంపేట మండలం బామనయ్య తండాలో ప్రాథమిక పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్నారు. శుక్రవారం ఉదయం సొంత ఊళ్లో పండుగ కోసం బైకుపై పిల్లలతో కలిసి బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న బైకును భిక్కనూరు మండలం అంతంపల్లి శివారులోని చైతన్యనగర్ వద్ద జాతీయరహదారిపై వెనుక నుంచి వస్తున్న కారు వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో శారద, ఆమె కుమారుడు అక్కడికక్కడే మృతిచెందారు. భర్త సురేష్, కుమార్తె శ్రీనిధిలు తీవ్రగాయాల పాలయ్యారు. శారద మృతివార్తను తెలుసుకున్న తోటి ఉపాధ్యాయులు, బంధువులు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిద్ధరాంరెడ్డి, పేష్‌కారి గిరిధర్, ప్రతినిధులు బాపురెడ్డి, సరస్వతి శ్రీధర్, తమ్మళి రాజులు ఘటనా స్థలానికి చేరుకుని తోటి ఉపాధ్యాయురాలు మృతి చూసి కంటతడిపెట్టారు. శుక్రవారం మెదక్ జిల్లా రామాయంపేట మండలం తొనిగండ్లలో నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు.


శారద(ఫైల్)


శ్రీహిత్(ఫైల్)

‘లేగదూడల’ తరలింపుపై రాస్తారోకో

మద్నూర్(జుక్కల్): మధ్యప్రదేశ్ నుంచి లారీలో అక్రమంగా హైదరాబాద్‌కు లేగదూడలను తరలిస్తుండడంతో మండల కేంద్రంలో బీజేపీ నాయకులు, యువమోర్చా సభ్యులు మద్నూర్‌లో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. లేగదూడల ను లారీలో కాళ్లు, అరవకుండా నోళ్ల ను కట్టేసి తరలించడం చాలా దారుణమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాములు ఆవేదన వ్యక్తం చేశారు. లారీలో అధికంగా లేగదూడలను తరలించడంతో మూడు దూడలు మృతి చెందాయని ఆయన పేర్కొన్నారు. లేగదూడలను అక్రమంగా తరలించడం వెనుక ఎవరు ఉన్నారో పోలీసులు పూర్తి విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై కాశీనాథ్ ఘటనా స్థలానికి చేరుకొని బీజేపీ నాయకులు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపజేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, దూడలను స్వాధీనం చేసుకున్నారు.


రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి


నవీన్(ఫైల్)

వేల్పూర్(బాల్కొండ): వేల్పూర్‌లో గురువారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని హనుమంతు గారి నవీన్(26) అనే యువకుడు మరణించినట్లు వేల్పూర్ ఎస్సై ఆర్.కృష్ణ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. నవీన్ తన బైక్‌పై రాత్రి పూట పొలానికి వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా ఆర్మూర్ వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిందన్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను స్థానికులు గుర్తించి, ఆస్పత్రికి తీసుకెళ్దామని చేస్తున్న ప్రయత్నంలోనే మరణించాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి ఆరు నెలల కిందనే పెళ్లయిందని, భార్య ఐదు నెలల గర్భవతి అని స్థానికులు పేర్కొన్నారు. దీంతో నవీన్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

చెరువులో పడి పశువుల కాపరి మృతి


ప్రకాశ్ మృతదేహం

మద్నూర్(జుక్కల్): మద్నూర్ మండలం కోడిచిరాకు చెందిన పశువుల కాపారి బాతే ప్రకాశ్(18) చెరువులో పడి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు ఎస్సై కాశీనాథ్ శనివారం తెలిపారు. కొడిచిరకు చెందిన ప్రకాశ్ శుక్రవారం పశువులను మేపుతూ చిన్న ఎక్లార బీం చెరువు వద్దకు వెళ్లాడన్నారు. స్నానం చేయడానికి దిగి ఈత రాకపోవడంతో ప్రమాదవశాత్తు మృతిచెంది ఉండచ్చని ఎస్సై పేర్కొన్నారు. ప్రకాశ్ ఇంటికి రాకపోవ డంతో ఆయన తండ్రి గోవింద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గజ ఈతగాళ్లతో వెతికిండంతో ప్రకాశ్ మృతదేహం చెరువులో లభ్యమైందని ఎస్సై తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

కిషన్‌గంజ్‌లో విస్తృత తనిఖీలు


ఆలుగడ్డల లారీని పట్టుకున్న వైస్‌చైర్మన్

సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్): నగరంలోని కిషన్ గంజ్‌లో గల హో ల్‌సేల్ దుకాణాల్లో నిజామాబాద్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. బెల్లం, ఆలు, ఉల్లిగడ్డ, శనగల హోల్‌సేల్ దుకాణాల స్టాక్ రిజిస్టర్లు, లైసెన్స్ ధ్రువపత్రాలను పరిశీలించారు. మార్కెట్‌ఫీజు చెల్లించకుండా బెల్లం, ఆలుగడ్డలు, ఉల్లిగడ్డలు, శనగలు విక్రయిస్తున్న దుకాణాదారుల నుంచి ఫీజు వసూలు చేశారు. బెల్లం, శనగల వ్యాపారులు ఏకంగా లైసెన్స్ లేకుండానే వ్యాపారం చేస్తుండడంపై వైస్‌చైర్మన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. వారి నుంచి రూ. 4,110 మార్కెట్ ఫీజును వసూలు చేశారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యాపారులందరూ తప్పకుండా లైసెన్సులు కలిగి ఉండాలని, లేకపోతే దుకాణాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. కిషన్‌గంజ్‌లో జీరో వ్యాపారం జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇక నుంచి ఆకస్మిక తనిఖీలు చేపడతామన్నారు. ఆయనవెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ జుగల్ కిషోర్, సూపర్‌వైజర్ కవియుద్దీన్, సుదర్శన్, సెక్యూరిటీగార్డులు ఉన్నారు.

వాగులో కొట్టుకుపోయి రెండు గేదెలు మృతి

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ఐలాపూర్ శివారులోని పాముల వాగు వరద ఉధృతికి రెండు గేదెలు కొట్టుకుపోయి శనివారం మృతిచెందినట్లు ఆర్ఐ గణేశ్ తెలిపారు. ఐలాపూర్‌కు చెందిన నడిమింటి దుర్గారెడ్డి, సంజీవరెడ్డిలకు చెందిన గేదెలు గ్రామశివారులోని పాములవాగు వద్ద మేతకు వెళ్లి వరద ఉధృతిలో కొట్టుకుపోయినట్లు ఆయన పేర్కొన్నారు. గేదెల విలువ రూ. 50,000 వరకు ఉంటుందన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

నిజామాబాద్ వాతావరణం

గరిష్టం	కనిష్టం
32.4°	25.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్




హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

డయాగ్నస్టిక్ సెంటర్స్ నిజామాబాద్

శైలజా డయాగ్నస్టిక్ సెంటర్	08462-229011
విజయ డయాగ్నస్టిక్ సెంటర్, సరస్వతినగర్	08462-222288
థైరోకేర్ డయాగ్నస్టిక్ సెంటర్, నిజామాబాద్	9014339146
విజయ డయాగ్నస్టిక్ సెంటర్	08462-222255
ఎస్ఎన్ డయాగ్నస్టిక్ సెంటర్	9951324841
రాజ్యలక్ష్మి డయాగ్నస్టిక్ సెంటర్	9494140990
శ్రీ సురక్ష డయాగ్నస్టిక్ సెంటర్	9949143278
శ్రీవెంకటేశ్వర డయాగ్నస్టిక్ సెంటర్	08462-221960,231908
విజయ డయాగ్నస్టిక్ సెంటర్	08462-222288
గంగా డయాగ్నస్టిక్ సెంటర్	08462-223666
శ్రీలేక డయాగ్నస్టిక్ సెంటర్	08462-229011
శ్రీ డయాగ్నస్టిక్ సెంటర్	08462-222628

రైళ్ల రాకపోకల వివరాలు



వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు...

రైలు నెం	నుంచి	వరకు	వారం	సమయం
17231	నాగర్‌సోల్	నర్సాపూర్ (గుంటూరు)	సోమ,శని	01.15
17232	నాగర్‌సోల్	నర్సాపూర్ (గుంటూరు)	సోమ,శని	19.50
18503	విశాఖపట్నం	షిరిడీ	శుక్ర	01.15
18504	షిరిడీ	విశాఖపట్నం	శని	06.20
17213	నర్సాపూర్	నాగర్‌సోల్	సోమ, మంగళ, బుధ, గురు, శని	23.15
17214	నాగర్‌సోల్	నర్సాపూర్ (కాజీపేట)	ఆది, మంగళ, బుధ, గురు,శుక్ర	19.50
18309	సంభల్‌పూర్	నాందేడ్	సోమ,మంగళ,శని)	11.55
18310	నాందేడ్	సంభల్‌పూర్	సోమ,మంగళ, శని	18.15
18509	విశాఖ	నాందేడ్	ఆది,బుధ, గురు	11.55
18510	నాందేడ్	విశాఖ	ఆది, బుధ, గురు	18.15
12719	అజ్మీర్	హైదరాబాద్	గురు, శని	21.40
12720	హైదరాబాద్	అజ్మీర్ (ఆకోల)	సోమ, బుధ	23.25
16733	రామేశ్వరం	ఓఖ	ఆదివారం	03.10
16734	ఓఖ	రామేశ్వరం	బుధవారం	14.30
12765	తిరుపతి	అమరావతి	బుధ, ఆది	06.45
12766	అమరావతి	తిరుపతి	సోమ, గురు	14.30
19713	జైపూర్	సికింద్రాబాద్	సోమవారం	03.20
19714	సికింద్రాబాద్	జైపూర్ (వయా అకోల)	మంగళవారం	00.35
11205	ముంబై(ఎల్‌టీటీ)	నిజామాబాద్	అదివారం	09.15
11206	నిజామాబాద్	ముంబై (ఎల్‌టీటీ)	అదివారం	23.15
16003	చెన్నై	నాగర్‌సోల్	సోమవారం	03.10
16004	నాగర్‌సోల్	చెన్నై	సోమవారం	21.40
19301	ఇండోర్	యశ్వంత్‌పూర్	సోమవారం	18.50
19302	యశ్వంత్‌పూర్	ఇండోర్	గురువారం	03.10
17019	అజ్మీర్	హైదరాబాద్	గురువారం	03.20
17020	హైదరాబాద్	అజ్మీర్	శనివారం	18.15

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో శనివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయింత్రం 5 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	06	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	36	750
నందీశ్వర సాధారణ	34	350
రాజేశ్వరపురం ఏసీ	02	750
రాజేశ్వరపురం సాధారణ	06	350
లక్ష్మి గణపతి	30	250
పార్వతీపురం స్పెషల్	31	500
పార్వతీపురం సాధారణ	32	200
శివపురం	33	150
శంకరపురం	48	50

– వేములవాడ

జిల్లాస్థాయి అధికారుల ఫోన్ నంబర్లు

కలెక్టర్	94910 36933
ఎస్పీ	94407 95400
ఏజేసీ	94910 36090
డీపీవో	98499 00112
డీఆర్వో	94910 36911
జెడ్పీ సీఈవో	98499 00106
డీఈవో	98499 09118
జేడీఏ	88866 12733
ఎస్ఈ, పీఆర్	94939 37079
ఎస్ఈ, ఆర్‌డబ్ల్యూఎస్	82975 15178
పీడీ, డ్వామా	70955 10001
పీడీ, ఐకేపీ	96666 17999
పీడీ, హౌసింగ్	77997 21162
పీడీ, ఐసీడీఎస్	94408 14550
ఐసీపీఎస్ అధికారి	83329 84789
ఈడీ, బీసీ కార్పొరేషన్	98480 60999
ఎస్సీ సంక్షేమాధికారి	98499 03697
బీసీ సంక్షేమాధికారి	94922 07072
ఎస్టీ సంక్షేమాధికారి	94909 57028
మైనారిటీ సంక్షేమాధికారి	98499 01156
వికలాంగుల సంక్షేమాధికారి	96184 04386

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు..

దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు

సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు

అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....


గదుల కొరకు	08752–255503
ఈవో కార్యాలయం	255550
కార్యనిర్వహణాధికారి	255903
రైల్వేస్టేషన్	255504
పోలీస్ స్టేషన్	255120
వైశ్యసత్రం	255521
బ్రాహ్మణ సత్రం	255522



భవిష్యం

మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.



మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..

కామారెడ్డి : 95539 55625,
కామారెడ్డి అర్బన్ : 9397322008,
కామారెడ్డి క్రైం : 9494260200
కామారెడ్డి రూరల్ : 94402 16130,
భిక్కనూరు : 97053 46558,
దోమకొండ : 97053 46559,
మాచారెడ్డి : 97053 46555

జర జాగ్రత్త..



భిక్కనూరు : రాజంపేట మండల కేంద్రంలోని సర్పంచ్ పుష్పాదుర్గారెడ్డి ఇంటి వద్ద ఉన్న మినీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ స్తంభం పూర్తిగా శిథిలావస్తకు చేరుకుంది. ఏ క్షణంలో పడిపోతుందోనని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని, వెంటనే ట్రాన్స్‌కో అధికారులు నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 94942 60200

గణనాథా.. పూజలందుకో..


దేవునిపల్లిలో గణేశ్‌యూత్ ఆధ్వర్యంలో పూజలందుకుంటున్న గణనాథుడు


జంగంపల్లిలో వినాయకుడి పూజలు


రామేశ్వర్‌పల్లిలో..


భిక్కనూరులో మట్టిగణపతిని తయారుచేసిన చిన్నారులు


వినాయకుడికి వినతిపత్రం ఇస్తున్న సమాఖ్య సిబ్బంది


దేవునిపల్లిలోని కాకతీయనగర్‌లో..


దోమకొండలోని మార్కండేయాలయంలో..


మాచారెడ్డిలోని అక్కాపూర్‌లో..


దుబాయ్‌లో పూజలందుకుంటున్న గణేశుడు

న్యూస్ బాక్స్

బీబీపేటలో పాలకేంద్రం ప్రారంభం


కేంద్రంలో స్వీట్ కొనుగోలు చేస్తున్న జెడ్పీటీసీ

దోమకొండ: బీబీపేట మండల కేంద్రంలో శుక్రవారం కరీంనగర్ డైరీ వారి పాలకేంద్రాన్ని జడ్పీటీసీ సభ్యుడు గండ్ర మధుసూదన్‌రావ్ ప్రారంభించారు. డీసీసీబీ ఉపాధ్యక్షుడు పరికి ప్రేంకుమార్, గ్రా మ సర్పంచ్ గాడి లింగం, నాయకులు దోమల స్వామి, ఇంద్రసేనారెడ్డి, తిరుపతి, రాజయ్య పాల్గొన్నారు.

రేపు నిర్మల్‌లో బీఎస్పీ సమావేశం


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బాల్‌రాజ్ తదితరులు

కామారెడ్డి అర్బన్ : బహుజన్ సమాజ్ పార్టీ ఆదిలాబాద్ జోన్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఈనెల 28న సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్మల్‌లో నిర్వహించనున్నట్లు బీఎస్పీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు బట్టెంకి బాల్‌రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తూరి సాయిలు, కార్యదర్శి బాల్‌రాజ్, నియోజకవర్గ అధ్యక్షుడు టి.స్వామి తదితరులున్నారు.

సెమిస్టర్ పరీక్షల్లో ఆర్కే విద్యార్థుల ప్రతిభ

కామారెడ్డి అర్బన్ : తెయూ డిగ్రీ సెమిస్టర్–2 ఫలితాల్లో ఆర్‌కే కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి దాదాపు వంద మందికి పైగా 10/10 జీపీఏ సాధించడంపై ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం వెలువడ్డ ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు పొందడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, సైదయ్య, గంగాధర్, భూమేశ్, ప్రభాకర్, రవి, శ్రీధర్, మల్లేశ్, నాగరాజు, బాబు, అనిల్, రమేశ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

'సాముహిక సెలవివ్వండి'


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్‌వోలు

దోమకొండ: సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ 1న సాముహిక సెలవు ఇవ్వాలని శనివారం వీఆర్‌వోలు బీబీపేట తహసీల్దార్ బాబా షరీపుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. వీఆర్‌వోల సంఘం కామారెడ్డి డివిజన్ అధ్యక్షుడు మాణిక్యం ఆధ్వర్యంలో వారు వినతిపత్రం అందించారు. వీఆర్‌వోలు ప్రతాప్, మహిపాల్‌రెడ్డి, అశోక్, సుధాకర్, లింగం పాల్గొన్నారు. అలాగే వీఆర్వోలు తహశీల్దార్ సాయిభుజంగ్‌రావ్‌కు వినతిపత్రం ఇచ్చారు. వీఆ ర్వోలు మల్లేశం, రమేశ్, ప్రతాప్, సుధాకర్, లింగం ఉన్నారు.

మాచారెడ్డిలో..

మాచారెడ్డి: సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న జాక్టో చేపట్టిన ఖిలాఫత్ దివస్ (పెన్షన్ విఘాత దినం)కు తాము పూర్తి మద్దతు ఇస్తున్నట్లు టీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు టి.శ్రీనివాస్ శనివారం తెలిపారు.

ప్రజాపోరాటాలపై నివేదిక ఇచ్చాం

కామారెడ్డి అర్బన్: జిల్లాలో సీఐటీయూ నిర్వహించిన పోరాటాలపై తెలంగాణ రాష్ట్ర సీఐటీయూ కౌన్సిల్ సమావేశాల్లో నివేదిక అందజేసినట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్.సిద్ధిరాములు తెలిపారు. శని, ఆదివారాల్లో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు వరంగల్‌లో జరిగాయని, అంగన్‌వాడీ టీచర్ల ఉద్యమం బీడీ కార్మికుల జీవన భృతి, జీఎస్టీపై నివేదికలో ఇచ్చామన్నారు.

లోకల్ వాయిస్

పావలా వడ్డీ రుణాలివ్వాలి



భిక్కనూరు : పొదుపు సంఘాలకు ప్రభుత్వం అందించే పావలా వడ్డీని వెంటనే అందించాలి. రెండున్నరేళ్లుగా పావలా వడ్డీని అందించడం లేదు. తాము రెగ్యూలర్‌గా రుణాన్ని చెల్లిస్తున్నాం. అయినప్పటికి ఇంత వరకు మాకు పావలా వడ్డీ రాలేదు. అధికారులు అడిగితే ప్రభుత్వం మంజూరు చేస్తలేదు అంటున్నారు. ప్రతి పొదుపు సంఘానికి ప్రభుత్వ వెంటనే పావలావడ్డీని అందించాలి. రెగ్యులర్‌గా రుణాలు చెల్లిస్తున్న వారికి ప్రోత్సాహకంగా అదనంగా రుణాలు అందజేయాలి.

– బల్యాల మంజుల,
పొదుపు సంఘం సభ్యురాలు, భిక్కనూరు

ఫోర్జరీ సంతకాలతో పట్టాలు

- రెవెన్యూ రికార్డులలో పేరు మార్పిడికి రూ.15 వేలు
- సాదాబైనామాలకు రూ.5 వేలు డిమాండ్
- వెల్లుట్ల వీఆర్‌వోపై రైతుల ఆరోపణ


ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): తండ్రి మృతి చెందితే కొడుకు పేరున భూమి వివరాలను రికార్డులలో ఎంట్రీ చేసేందుకు రూ.10 వేలు, భర్త మృతి చెందితే భార్యపై రికార్డులో నమోదుకు రూ.ఐదు వేలు, కొత్తగా భూమి కొనుగోలు చేసిన వారు తమ పేర్లపై భూమి వివరాలను రికార్డులలో నమోదుకు రూ.15 వేలు, సాదాబైనామాల ఆర్డరు కాపీలను ఇచ్చేందుకు రూ.3వేల నుంచి రూ.5 వేల వరకు ముట్టజెప్పాల్సిందే.. ఇలా గ్రామంలో రైతుల వద్ద వసూళ్లకు పాల్పడుతున్న వీఆర్‌వో లీలలు ఇన్నీ అన్నీ కావు..

అధికారుల సంతకాలను ఫోర్జరీ చేస్తూ రైతులను మోసం చేస్తున్న ఆగడాలు మండలంలోని వెల్లుట్ల గ్రామంలో జరుగుతున్నాయని ఇన్‌చార్జి తహసిల్దార్ వరలక్ష్మికి రైతులు ఫిర్యాదు చేశారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ హయాంలో ఇది జరిగిందని ఇన్‌చార్జి తహ సీల్దార్ తెలిపారు. దీంతో రైతులు గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ నాగజ్యోతికి పట్టాపాస్ బుక్‌ల ఫొటోలను వాట్సప్ ద్వారా పంపారు. వాటిని పరిశీలించిన ఆమె అందులో ఉన్న సంతకం తనది కాదని తెలిపినట్లు రైతులు తెలిపారు. గ్రామంలో రైతుల వద్ద తీసుకున్న డబ్బుల విషయంలో గొడవ చేయడంతో ఎక్కడ తన బండారం బయట పడుతుందోనన్న భయంతో అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి రైతులకు పట్టా పాస్ పుస్తకాలను అందించాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. వీఆర్‌వో రికార్డుల పని గ్రామ సేవకులతో చేయిస్తాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. తమ గ్రామం నుంచి ఆయనను బదిలీ చేయాలని వారు కోరుతున్నారు.

విచారణ చేస్తున్నాం

– వరలక్ష్మి, ఇన్‌చార్జి తహసీల్దార్ ఎల్లారెడ్డి

వెల్లుట్ల గ్రామ రెవెన్యూ అధికారి ఫోర్జరీ సంతకాలు చేసి వివరాలను పట్టాపాస్ పుస్తకాలలో రాస్తున్నాడని, డబ్బులివ్వనిదే పని చేయడం లేదనే విషయంపై గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నాం.



రైతుకు వీఆర్‌వో ఇచ్చిన పట్టా పాస్ పుస్తకం

పేరు మార్పిడికి రూ.13 వేలు డిమాండ్



తన గ్రామంలో ఇతర రైతుల వద్ద నుంచి రెండెకరాల భూమి కొనుగోలు చేసుకున్న అనంతరం రిజిస్ట్రేషన్ చేసుకున్నాను. రెవెన్యూ రికార్డులలో భూమి వివరాలను నమోదు చేయాలని అధికారిని కోరగా 15 వేలు డిమాండ్ చేశాడు. పైసలివ్వనిదే పని కాదని చెప్పడంతో రూ.13 వేలకు బేరం కుదుర్చుకుని రూ.5వేలు అడ్వాన్సుగా ఇచ్చాను. పాత పట్టా పాస్ పుస్తకాలలోనే కొత్తగా కొనుగోలు చేసిన భూమి వివరాలను నమోదు చేసి ఇచ్చాడు. అధికారుల సంతకాలలో తేడా కనిపించడంతో ఫిర్యాదు చేశాను. – మంద్రు శ్రీకాంత్, వెంకటాపూర్

తండ్రి పేరుపై ఉన్న భూమి మార్పిడికి..



తన తండ్రి మృతి చెందడంతో, తండ్రి పేరిట ఉన్న వ్యవసాయ భూమిని తన పేరుపై రెవెన్యూ రికార్డులలో నమోదుకు వీఆర్‌వో రూ.5 వేలు డిమాండ్ చేశాడు. రూ.3 వేలకు ఒప్పందం కుదుర్చుకుని రూ.రెండు వేలు ఇచ్చాను. కొన్ని రోజుల తరువాత తన పాత పట్టా పాస్ పుస్తకంలోనే భూమి వివరాలను మార్పిడి చేసి ఇచ్చాడు. సంతకాలలో తేడా కనిపించడంతో అధికారులకు ఫిర్యాదు చేశాను. – కొటాల సాయిలు, వెల్లుట్లపేట

సాదాబైనామాల ఆర్డరు కాపీలకు రూ. 3వేలు



సాదాబైనామాల ఆర్డరు కాపీల కోసం పట్వారీ రూ.3 వేలు డిమాండ్ చేశాడు. రూ.2 వేలు మాట్లాడుకుని రూ.1500 ఇచ్చాను. ఇంత వరకు సాదాబైనామా ఆర్డరు కాపీలను ఇవ్వలేదు. ఇంకా డబ్బులు కావాలని అడుగుతున్నాడు. – పంతులు సంతోష్, వెంకటాపూర్

లేగదూడల లారీ పట్టివేత

- వెంబడించి పట్టుకున్న పోలీసులు
- లారీలో ఊపిరాడక మూడు లేగదూడల మృతి

మద్నూర్(జుక్కల్): మధ్యప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు అనుమతులు లేకుండా తరలిస్తున్న లేగ దూడల లారీని శనివారం పోలీసు సిబ్బంది వెంబడించి పట్టుకున్నారు. మధ్యప్రదేశ్ నుంచి ఎంపీ 09 హెచ్‌జీ 7656 నంబరు గల లారీలో 55 లేగ దూడలను మద్నూర్ మీదుగా హైదరబాద్‌కు తరలిస్తున్నారు. లారీలోని లేగదూడలకు కాళ్లు, నోరు గట్టిగ ఊపిరాడకుండా కట్టేసి ప్రతి లేగ దూడకు నంబర్లను ఇచ్చారు. లారీలోని మూడు లేగదూడలు ఊపిరాడక మృతి చెందాయి. మద్నూర్‌లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద లారీని ఆపాలని పోలీసులు సూచించినా లారీ డ్రైవర్ ఆపకుండా వెళ్లిపోయాడు. దీంతో పోలీసు సిబ్బంది లారీని వెంబడించి లచ్చన్ గేటు వద్ద పట్టుకున్నారు. లారీలోని లేగదూడలను మార్కెట్ యార్డులో దింపి పశువైద్యులు వైద్యం అందించినట్లు ఎస్సై కాశీనాథ్ తెలిపారు. లేగ దూడలను తరలిస్తున్న సంతోష్, చరన్‌సింగ్, అబ్దుల్ గనీలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



లారీలో కుక్కి నింపిన లేగదూడలు

పండగలపై ఆంక్షలా?

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి జిల్లాలో గణేశ్ ఉత్సవాలకు పోలీసులు, విద్యుత్ అధికారులు రుసుములు చెల్లించాలని తీవ్ర ఒత్తిడి చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ విశ్వహిందూ పరిషత్ గణేశ్ ఉత్సవ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. శనివారం ఉదయం కామారెడ్డి వివేకానంద కాలనీ శ్రీరామంజనేయ దేవాలయంలో సమావేశమైన ఉత్సవ కమిటీ గణేశ్ మండపాల నిర్వహకులపై వివిధ శాఖల అధికారులు అనుమతుల పేరిట అనుచితంగా ప్రవర్తించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.ఊరేగింపుగా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లడానికి బయలు దేరగా కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద పట్టణ సీఐ శ్రీధర్‌కుమార్ అడ్డుకున్నారు. అనంరతం జాయింట్ కలెక్టర్ సురభి సత్తయ్యకు నాయకులు పరిస్థితి వివరించి వినతి పత్రం అందజేశారు. విశ్వహింద్ పరిషత్ గణేశ్ ఉత్సవ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మోతె కృష్ణాగౌడ్, ప్రతినిధులు చింతల శ్రీనివాస్, చింతల రమేష్, పుల్లూరి సతీష్, జె.శ్రీనివాస్, కే.పాపిరెడ్డి, బిజెపీ యువత జిల్లా కార్యదర్శి జూలూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

సౌత్‌జోన్ సెపక్‌తక్ర టోర్నీకి జిల్లా క్రీడాకారులు

నిజామాబాద్‌స్పోర్ట్స్(నిజామాబాద్ అర్బన్): సౌత్‌జోన్ సెపక్‌తక్ర టోర్నీ జిల్లాకు చెందిన నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. వారిని సెపక్‌తక్ర సంఘం జిల్లా అధ్యక్షులు గాదారి సంజీవ్‌రెడ్డి శనివారం అభినందించారు. ఈ నెల 28 నుంచి 30 వరకు విజయవాడలో ఈ టోర్నీ జరగనుందని తెలిపారు. ఎంపిక పోటీలు ఈ నెల 20న హైదరాబాద్‌లో జరిగాయన్నారు. అంతర్జాతీయ క్రీడాకారిని పి.దీపిక, జిల్లా సంఘం బాధ్యులు సుమన్‌చౌహన్, సీహెచ్ బాగారెడ్డి, కబడ్డీ కోచ్ మీసాల ప్రశాంత్, జి.శ్యామ్‌సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన వారు వీరే..

మహిళల విభాగంలో– సీహెచ్ రిక్కిరెడ్డి, ఎమ్ నందిని, సీహెచ్ సాయిశ్రీ ఉన్నారు.

పురుషుల విభాగంలో– ఎలేటి అభినవ్‌రెడ్డి

సాక్షి Weekend
ఆదివారం | ఆగస్టు | 27 | 2017

భళే గణపతిం!!

బొజ్జ గణపయ్య కొలువు దీరాడు.. విభిన్న రూపాల్లో విఘ్న నాయకుడు జిల్లా వ్యాప్తంగా పూజలందుకుంటున్నాడు. వినాయక చవితి సందర్భంగా భక్తులు ఇళ్లు, మండపాలు, ఆలయాలు, కమ్యూనిటీ హాళ్లలో గణనాథులను ప్రతిష్టించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పార్వతీ తనయుడ్ని భక్తిశ్రద్ధలతో కొలిచారు. లంబోదరుడి కోసం మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. జిగేల్ మనే రంగురంగుల విద్యుద్దీపాలు, కళ్లు చెదిరే సెట్టింగులతో మండపాలను ముస్తాబు చేశారు. వినాయకుడి విభిన్న రూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇక, ఈసారి భక్తుల్లో ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణ బాధ్యత కూడా పెరిగింది. అందుకే, మట్టి విగ్రహాలు ఎక్కువ సంఖ్యలో ప్రతిష్టించారు. 'సాక్షి' పిలుపు మేరకు ఉమ్మడి జిల్లాలో చాలా మంది పర్యావరణ హిత గణపతికే జైకొట్టారు. తాము ప్రతిష్టించిన బొజ్జ గణపయ్యతో సెల్ఫీ దిగి పంపించారు. ఆ ఫొటోల సమాహారమే ఈ వారం వీకెండ్..

నగరంలో ప్రతిష్టించిన గణనాథుడి విగ్రహం





నాగరాజ్, భిక్కనూర్ రైల్వేస్టేషన్ గ్రామం

కొలువుదీరిన లంబోదరుడు

నిజామాబాద్ కల్చరల్(నిజామాబాద్ అర్బన్):

వినాయ చవితి సందర్భంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా భక్తులు గణపయ్యను భక్తిశ్రద్ధలతో కొలిచారు. వినాయక ప్రతిమలను తమ ఇళ్లల్లో, మండపాల్లో ప్రతిష్టించి విశేష పూజలు చేశారు. అలాగే వాడవాడలా భారీ విగ్రహాలను ప్రతిష్టించారు. నగరంలోని ప్రధాన కూడళ్లు, వీధుల్లో ప్రతిష్టించే భారీ వినాయక విగ్రహాలను సంప్రదాయం ప్రకారం స్థానిక పెద్దరాం మఠంలో ఉంచి, అక్కడి నుంచి గణేశ్ మండపాల నిర్వాహకులు, యువకులు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి, హారతులు ఇచ్చారు. నగరంలోని పోచమ్మగల్లి, పూసలగల్లి, కంఠేశ్వర్, వినాయక్‌నగర్, బడాబజార్, శివాజీనగర్, వర్నిరోడ్, న్యాల్‌కల్‌రోడ్, ఖలీల్‌వాడి తదితర ప్రాంతాల్లో 12 నుంచి 24 అడుగుల ఎత్తులో విభిన్న రూపాల్లో తయారు చేసిన గణనాథులను ప్రతిష్టించారు. శనివారం పలు గణేశ్ మండపాల వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు.

వాడవాడలా...

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ సంవత్సరం మొత్తం 6,200 గణేశ్ ప్రతిమలు ప్రతిష్టించారు. గతేడాది 6007 ప్రతిమలు ప్రతిష్టించగా, ఆ సంఖ్య ఈ సంవత్సరం పెరిగింది. గ్రామగ్రామాన, వాడవాడలా వినాయక మండపాలు వెలిశాయి. నిజామాబాద్ సబ్ డివిజన్‌లో 3,100, బోధన్‌లో 1100, ఆర్మూర్‌లో 2,000 గణేశ్ ప్రతిమలను ప్రతిష్టించారు. ఇక, నిజామాబాద్ నగరంలో ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో 1131 గణేష్ విగ్రహాలను ప్రతిష్టించారు. ఇందులో ఒకట టౌన్ పరిధిలో 110, రెండవ టౌన్ పరిధిలో 175, మూడవ టౌన్ పరిధిలో 295, నాల్గోటౌన్ పరిధిలో 361 వినాయక ప్రతిమలు, 5వ టౌన్ పరిధిలో 144, ఆరోటౌన్ పరిధిలో 56 గణేష్ విగ్రహాలను ప్రతిష్టించారు.



డిచ్‌పల్లి మానవతసదన్‌లో ఏకదంతుడికి పూజలు చేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్



పోలీస్ శాఖ గణేశ్ మండపంలో పూజలు చేస్తున్న సీపీ కార్తికేయ దంపతులు



టీఎస్‌ఎస్‌పీలో గణపయ్యకు హారతి ఇస్తున్న కమాండెంట్ సాంబయ్య



రుద్రూరు: వినాయకుడికి లడ్డూ అందజేస్తున్న ఫిరోజ్ పటేల్ తదితరులు



ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినా
పరిణమిస్తున్నాయని, ఈ నేపథ్యంలో మట్టి వినా
సాక్షి కోరింది. దీంతో సాక్షి చేపట్టిన ఈ కార్య
జిల్లాల వాసులు కొందరు తమ ఇళ్లల్లో, మ
పర్యావరణ హిత గణప

మట్టి గణపతి
జై కొట్టా


రాజేశ్ కన్నా, సుభాష్ నగర్, నిజామాబాద్


ధనుంజయ్, చౌట్‌పల్లి, కమ్మర్‌పల్లి


రవీందర్‌నాయక్, బొగ్గులకుంట తండా, మం. పిట్లం


నల్ల గణేశ్ గుప్త ఫ్యామిలీ,కమ్మర్‌పల్లి


మంజీర స్కూల్, మహ్మద్ నగర్, మం. నిజాంసాగర్



జెడ్పీహైస్కూల్, అమ్రాద్, మాక్లూర్


కృష్ణ, ఆదిత్య, కరణ్, వాజిద్‌నగర్, బిచ్కుంద


సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ విద్యార్థులు, అయిలాపూర్, మం.నందిపేట


గ్రీష్మ, శ్రీష్మ, విద్యానగర్ కాలనీ, కామారెడ్డి


ఇండిపెండెన్స్ యూత్, తల్వేద


దయానంద్, న్యాయవాది, లలిత్ నగర్, నిజామాబాద్


రోహిత్, రక్షిత్, నిజామాబాద్


జి నరేష్, నందిపేట


దూదం రవి, కోటగల్లీ, నిజామాబాద్


రామాంజనేయులు, రామేశ్వర్‌పల్లి, మం. భిక్కనూర్


నాగరాజు, నిజాంసాగర్


బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు, పోచంపాడ్


నిజాంసాగర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు


ప్రశాంత్, అక్బర్ నగర్, రుద్రూర్ మండలం


శ్రేయన్, పద్మశాలి హైస్కూల్ చంద్రానగర్, నిజామాబాద్

eekend

యక విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా
యక విగ్రహాలనే ప్రతిష్ఠించి, సెల్ఫీ తీసి పంపాలని
క్రమానికి అనూహ్య స్పందన వచ్చింది. రెండు
ండపాల్లో మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించారు.
య్యలనే పూజించారు.

కే ... రు



రాంరెడ్డి, అశోక్‌నగర్, కామారెడ్డి



జెడ్పీ హెచ్ఎస్ విద్యార్థులు, మత్తమాల, మం. ఎల్లారెడ్డి





ఆదిత్య, అఖిల, వెంకటేశ్, విఘ్నేశ్ కోటగల్లీ, నిజామాబాద్



ఇగో రైడర్స్ యూత్, ఉప్లూర్, మం. కమ్మర్‌పల్లి



సింధు,గంగస్థాన్ 1, నిజామాబాద్



జెడ్పీ హెచ్ఎస్ విద్యార్థులు, తుజాల్‌పూర్, మం. బీబీపేట్



కుర్మ సందీప్ కుమార్, పెర్కిట్, మండలం ఆర్మూర్



వేదశ్రీ, రవిచరణ్, భానుచరణ్,శ్రావ్య, కామారెడ్డి



రెడ్డి సంఘం, తాడ్వాయి



జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు, అర్గుల్



గారిపల్లి గంగాధర్ ఫ్యామిలీ, భీమ్‌గల్



ప్రవీణ్, విద్యానగర్, కామారెడ్డి



ఫ్రెండ్స్ వెల్ఫేర్ యూత్, హాసకొత్తూర్, కమ్మర్‌పల్లి



శ్రీహరి, సంతోష్ నగర్, వర్ని రోడ్





భానుతేజ, మోతె, మం. వేల్పూర్



సునీల్ కుమార్, అశోక్ నగర్, నిజామాబాద్



శ్రీకాంత్, బాబన్న, అయిలాపూర్, నందిపేట్



శ్రీ మారుతి గణేశ్ మండలి, మామిడిపల్లి, మం. ఆర్మూర్





వైష్ణవి, శ్రీజ, వైనవి, ఇశాన్, బొబ్బిలి వీధి, నిజామాబాద్



డి రాము



బాల్‌రాజు, దుర్గారావ్, బాన్సువాడ

సెల్ఫీ విత్ మట్టి గణేశా..


విష్ణుచరణ్, నారాయణ పేట్


నిశాంత్, రాంచంద్రపల్లి, మం. మాక్లూర్



కీర్తి, గాయత్రి నగర్, నిజామాబాద్


కరంపురి విగ్నేశ్, గాయత్రి నగర్, నిజామాబాద్



గణేశ్ యాదవ్, అన్సాన్‌పల్లి, ఇందల్వాయి


నేహ జాదవ్, గుర్బబాది రోడ్, నిజామాబాద్


సోనాలిక, న్యూహౌసింగ్ బోర్డు, నిజామాబాద్


శ్రీమాన్, ప్రవస్తి,శివాజీనగర్, నిజామాబాద్


హన్మాండ్లు, రోటరీ నగర్, న్యాల్‌కల్ రోడ్, నిజామాబాద్


యశ్వంత్ , ఆర్మూర్


వంశీకృష్ణ, కసాబ్ గల్లీ, నిజామాబాద్


కిషిత్, కోనాపూర్, కమ్మర్‌పల్లి


అవంతిక, నిజామాబాద్


ప్రణయ్ గౌడ్,మారుతి నగర్, నిజామాబాద్


వినయ్ రెడ్డి, గాయత్రి నగర్, నిజామాబాద్


అఖిలేశ్, పెర్కిట్, ఆర్మూర్


ప్రవీణ్, న్యూహౌసింగ్ బోర్డు కాలనీ, వినాయక్ నగర్, నిజామాబాద్


నంద సాత్విక్, భిక్కనూర్


శ్రీనివాస్, బిచ్కుంద


కల్యాణ్, సదాశివనగర్


లక్ష్మీరాజం, చుక్కాపూర్, మం. మాచారెడ్డి


వేదశ్రీ, సదాశివనగర్


శివాజీ యూత్, వీరాపూర్, మం. బీర్కూర్


లక్ష్మి, బ్రాహ్మణ పల్లి, జక్రాన్‌పల్లి


కైలాస్‌పతి, మహాలక్ష్మీ కాలనీ, ఆర్మూర్

చైన్ స్నాచర్‌ను పట్టుకున్న పోలీసులు


వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌హెచ్‌వో సీతారాం

ఆర్మూర్: ఆర్మూర్ పట్టణంలోని ముత్యాలమ్మ గుడి సమీపంలో ఈ నెల 23న చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుడు దేశెట్టి మోహన్‌ను అరెస్టు చేసినట్లు ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సీతారాం తెలిపారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పట్టణంలోని రాంమందిర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న బండారి భాగ్యలక్ష్మి ఈ నెల 23న ఇంటికి వెళ్తుండగా ముత్యాలమ్మ గుడి వద్ద మోటారు సైకిల్‌పై వచ్చిన ఒక అగంతకుడు ఆమె మెడలోని రెండున్నర తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడు. ఆమె వెంటనే స్థానికుల సహకారంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ నిర్వహించారు. గోల్ బంగ్లా సమీపంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా సహకారంతో చైన్ స్నాచింగ్ చేసిన సమయంలో సీసీ ఫుటేజీలను పరిశీలించగా బాధితురాలు నిందితుడిని గుర్తించింది. అగంతకుడు ఉపయోగించిన ఏపీ 25 క్యూ 1065 నంబర్ బైకు ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. శుక్రవారం ఆర్మూర్ మండలం గోవిందిపేట్ శివారులోని బ్రిడ్జి వద్ద ఎస్సై సంతోష్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వ్యవహరించిన వ్యక్తిని పట్టుకొని విచారించగా సీసీ ఫుటేజ్‌లో గుర్తించిన మోటార్ సైకిల్‌గా పోలీసులు గుర్తించారు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా సిరికొండ మండలం మైలారం గ్రామానికి చెందిన దేశెట్టి మోహన్ ఆర్మూర్‌లో చైన్ స్నాచింగ్ చేసినట్లు అంగీకరించడంతో నిందితుడిని కోర్టులో రిమాండ్ చేసినట్లు ఎస్‌హెచ్‌వో వివరించారు.

తెగిన బ్రాహ్మణపల్లి వాగు ర్యాంపు


కొట్టుకుపోయిన తాత్కాలిక వంతెన

ఎడపల్లి(బోధన్): రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని బ్రాహ్మణపల్లి వాగు ర్యాంపు తెగిపోయింది. వాగుపై వంతెన నిర్మాణానికి రూ. 2.17 కోట్లు మంజూరు కాగా కాంట్రాక్టర్ పాత వంతెన కూల్చివేశాడు. రాకపోకలకు నీటి అడ్డుకట్ట వేసేందుకు మొరంతో ర్యాంప్ నిర్మించారు. పనులను ప్రారంభించకపోవడంతో భారీ వర్షాలకు ర్యాంప్ తెగిపోయింది.


సింగీతం రిజర్వాయర్ నుంచి మూడు వరదగేట్ల ద్వారా విడుదల అవుతున్న నీరు

జల సి(స)ంగీతం

- రికార్డు స్థాయిలో నీటి విడుదల
- మూడు గేట్ల ద్వారా 2,500 క్యూసెక్కులు
- నీటి ప్రవాహంతో వరద పరవళ్లు

నిజాంసాగర్(జుక్కల్): సింగీతం రిజర్వాయర్ జలకళను సంతరించుకుంది. మత్తడిపై నుంచి పొంగిపొర్లుతూ జలసిరుల (సి)సంగీతంగా మారింది. ఎగువ నుంచి వరద నీటి ఉధృతి అధికంగా ఉండడంతో ప్రాజెక్టు మూడు గేట్లు ఎత్తి ప్రధాన కాలువలోకి విడుదల చేస్తున్నారు. 1998–99 సంవత్సరంలో రిజర్వాయర్ నిర్మించగా 18 ఏళ్లల్లో రికార్డు స్థాయిలో ప్రస్తుతం 2,500 క్యూసెక్కుల నీటిని ప్రధాన కాలువకు విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్‌లోకి ఎగువ నుంచి 2,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా అధికారులు అంతే స్థాయిలో కిందకు నీటిని వదులుతున్నారు.


నిండుగా ప్రవహిస్తున్న ప్రధాన కాలువ

నిజాంసాగర్‌లోకి 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

నిజాంసాగర్(జుక్కల్): ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు నిజాంసాగర్ ప్రాజెక్టులోకి శనివారం సాయంత్రం 400 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వచ్చి చేరుతుందని నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు, 17.8 టీఎంసీలకు గాను ప్రస్తుతం 1384.5 అడుగులతో 2.27 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

జలకళ సంతరించుకున్న చెరువులు, వాగులు



పొంగిపొర్లుతున్న జానకమ్మ చెరువు, నిండుగా పారుతున్న సిర్నాపల్లివాగు

ఇందల్‌వాయి(నిజామాబాద్ రూరల్): ఇందల్‌వాయి మండలంలో శుక్రవారం సాయంత్రం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాల్లోని చెరువులు, వాగులు జలకళ సంతరించుకున్నాయి. మండలంలోని ప్రధాన చెరువులైన ఇందల్వాయి చెరువు, గన్నారం చెరువులు సగానికి పైగా నిండడంతో ఆయకట్టు రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరో ప్రధాన చెరువైన సిర్నాపల్లి జానకమ్మ చెరువు పూర్తిగా నిండి అలుగు పొంగడంతో దాని పరిధిలోని సిర్నాపల్లి, నల్లవెల్లి గ్రామాల్లోని గొలుసు కట్టు చెరువులకు భారీగా వరద నీరు వచ్చి చేరింది. అలాగే సిర్నాపల్లి, గౌరారం గ్రామాల వాగులు పారుతున్నాయి. ఇందల్వాయిలో వరద నీటికి దెబ్బతిన్న వరిపొలాలను తహసీల్దార్ సుధాకర్ రావు పరిశీలించారు.

నీట మునిగిన ఇళ్లు


సత్యనారాయణపురంలో నీటమునిగిన ఇళ్లు

నిజామాబాద్ రూరల్: మండలంలోని పాంగ్రా పంచాయతీ పరిధిలోని సత్యనారాయణ స్వామి మందిర సమీపంలో వాగు ఒడ్డున ఉన్న నిరుపేదల గుడిసెలు, రేకుల ఇళ్లు నీటిలో మునిగాయి. వాగులో నీళ్లు ఇళ్లలోకి రావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ వాసులు పక్క బంధువుల ఇంటికి వెళ్లి ఉంటున్నారు. స్థానిక వార్డు సభ్యుడు నరసింహాచారి కాలనీని సందర్శించి వారి సమస్యలు తెలుసుకున్నారు. గతేడాది ఇదే పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

'పోచారం'లో పెరుగుతున్న నీటిమట్టం



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం ప్రాజెక్టులో నీటిమట్టం శనివారం వేగవంతంగా పెరుగుతోంది. ప్రాజెక్టు ఎగువనున్న గాంధారి, లింగంపేట మండలాల్లో శుక్రవారం రాత్రి జోరుగా వర్షం కురవడంతో లింగంపేట పెద్దవాగు ద్వారా అధిక మొత్తంలో వరదనీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులు కాగా శనివారం సాయంత్రానికి 19.5 అడుగులకు చేరుకుంది. ప్రస్తుతం లింగంపేట పెద్దవాగు ద్వారా 6,941 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వస్తుండగా 125 క్యూసెక్కుల నీరు ప్రధానకాలువ ద్వారా అవుట్ ఫ్లోగా వెళ్తుందని ఇరిగేషన్ ఏఈ కేశవరెడ్డి తెలిపారు.

కళ్యాణి ప్రాజెక్టు మూడు గేట్ల ఎత్తివేత

1800 క్యూసెక్కుల నీటి విడుదల

ఎల్లారెడ్డి: మండలంలోని కళ్యాణి ప్రాజెక్టు గేట్లను అధికారులు మరోమారు ఎత్తి నీటిని దిగువకు వదిలారు. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరద నీరు ఉధృతంగా రావడంతో ప్రాజెక్టు మూడు వరద గేట్లను ఎత్తి 1500 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతం నుంచి 1800 క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో నిజాంసాగర్ కెనాల్‌కు 300 క్యూసెక్కుల నీటిని వదులుతున్నామని చెప్పారు.

వర్షానికి గోడకూలి ఒకరికి తీవ్ర గాయాలు


గోడ కూలి ధ్వంసమైన ఆటో, బైకు

దోమకొండ(కామారెడ్డి): మండలంలోని ముత్యంపేటలో శనివారం ఉదయం వర్షానికి గోడకూలి వివాహితకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన అన్నారం శ్రీజ ఉదయం ఇంటిముందు వాకిలి ఊడుస్తుండగా ఈ సంఘటన జరిగింది. ఇంటికి ఆనుకుని గ్రామ సర్పంచ్ మనోహర్‌రెడ్డి ప్రహరీ గోడ అకస్మాత్తుగా కూలింది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలు కాగా వెంటనే కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఇదే ఘటనలో శ్రీజ భర్త అన్నారం సత్యంకు చెందిన ఆటోతో పాటు కుటుంబసభ్యులకు చెందిన రెండు ద్విచక్ర వాహనాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఘటనపై విచారణ జరుపుతున్నామని ఏఎస్సై నర్సింలు పేర్కొన్నారు.

సీడ్ కార్పొరేషన్ అధికారి నిలదీత


సీడ్ కార్పొరేషన్ అధికారిని నిలదీస్తున్న రైతులు

రెంజల్: ప్రభుత్వం రాయితీపై కల్తీ విత్తనాలను సరఫరా చేసిందని ఆరోపిస్తూ మండలంలోని బోర్గాం రైతులు వ్యవసాయ అధికారులను నిలదీశారు. శనివారం సారంగపూర్‌లోని తెలంగాణ సీడ్ కార్పొరేషన్ అధికారితో పాటు మండల వ్యవసాయాధికారి గ్రామంలోని సోయా పంటలను పరిశీలించారు. సోయా పంట ఏపుగా పెరిగినా సరైన ఖాత రావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు నకిలీ విత్తనాలను అంటగట్టారని ఆరోపిస్తూ వ్యవసాయ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే పంటలపై వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టామని, చివరిదశలో ఖాత రావడంలేదని రైతులు వాపోయారు. కార్పొరేషన్ సీడ్ ప్రాసెసింగ్ అధికారి అతుల్‌జైన్‌ను ముట్టడించి తమకు న్యాయం చేసే వరకు కదలనిచ్చేది లేదని పట్టుబట్టారు. త్వరలో కార్పొరేషన్ డీఎంతో పాటు శాస్త్రవేత్తలను గ్రామానికి తీసుకువచ్చి విచారణ చేయిస్తానని మండల వ్యవసాయాధికారి రైతులకు నచ్చచెప్పడంతో శాంతించారు. మండలంలో సుమారు 8 వేల ఎకరాల్లో రైతులు సోయా పంటను సాగు చేశారని ప్రతి గ్రామంలో ఇదే పరిస్థితి ఉందన్నారు. త్వరలో రైతులకు న్యాయం జరిగేలా జిల్లా అధికారులకు నివేదిక అందిస్తానని వ్యవసాయాధికారి వివరించడంతో రైతులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేశ్, రైతులు హన్మంతరెడ్డి, పోతన్న పాల్గొన్నారు.

మన కామారెడ్డి
సాక్షి కామారెడ్డి
ఆదివారం | ఆగస్టు | 27 | 2017



వెండితెర



అర్జున్‌రెడ్డి
ప్రియా 70ఎంఎం(కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

ఫిదా
ప్రియాఏసియన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక
దర్శన్ డీలక్స్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

వివేకం
శాంతి (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

క్రీడల నిర్వహణకు
ఏర్పాట్ల పరిశీలన

కామారెడ్డి క్రైం: కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 29 నుంచి 31 వరకు నిర్వహించనున్న ఇంటర్ కళాశాలల అండర్–19 క్రీడలకు శనివారం ఇంటర్‌బోర్డు అధికారి దాసరి ఒడ్డెన్న, నోడల్ అధికారి నాగరాజ్‌లు మైదనాన్ని పరిశీలించారు. కళాశాలలో రికార్డులను పరిశీలించి అడ్మిషన్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి కాంట్రాక్ట్ లెక్చరర్ల వేతనాలు రూ.3కోట్ల 50 లక్షలు విడుదలయ్యాయని లెక్చరర్ల హాజరు ఈనెల 28లోగా పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్‌సలాం, పీడీ గంగాధర్, అధ్యాపకులు దుర్గయ్య, ప్రసాద్, మురళి, సుప్రత్, అలీమ్, జాన్, కిష్టయ్య, రంజిత్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.



మైదానాన్ని పరిశీలిస్తున్న ఇంటర్ విద్యాధికారి ఒడ్డెన్న

శారదమ్మా.. నిన్ను మరువలేము..



సంతాపం తెలుపుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

భిక్కనూరు : నీవు నేర్పిన పాఠాలు మరువలేము.. నీవు చూపిన దారిని విడువలేము.. నీవు నేర్పిన క్రమశిక్షణను పాటిస్తాము.. అంటూ ఆ విద్యార్థులు కన్నీళ్ల పర్యంతమయ్యారు. శుక్రవారం రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయురాలు శారద మృతిని తట్టుకోలేని చిన్నారులు బోరున విలపించారు. భిక్కనూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల శారద మృతికి సంతాపసూచకంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గురువారం వరకు తమకు పాఠాలు బోధించిన టీచర్ శుక్రవారం కనిపించని దూరాలకు చేరిపోవడాన్ని వాళ్లు జీర్ణించుకోలేకపోయారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా సమయానికి పాఠశాలకు వచ్చే తమ టీచర్ ఇక మాకు కనిపించదంటూ విద్యార్థినులు శారద చిత్రపటం ముందు విలపించారు. జెడ్పీటీసీ నం దరమేశ్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ప్రతినిధులు బాపురెడ్డి, నర్సింగ్‌రావు, మధుసూదన్‌రెడ్డి, టీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టేకు కలప పట్టివేత



పట్టుబడ్డ కలపతో అధికారులు

మాచారెడ్డి : మండలంలోని బంజపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మోటార్‌పడ్గతొడ్డి తండాలో నిల్వ ఉంచిన రూ.45వేల విలువైన టేకు కలపను అటవీశాఖాధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి అంబర్‌సింగ్ మాట్లాడారు. తండాలో అక్రమంగా నిల్వ ఉంచారన్న సమాచారం మేరకు దాడి చేసినట్లు ఆయన తెలిపారు. ఓ చోట నిల్వ ఉంచిన టేకు దుంగలను స్వాధీనం చేసుకుని రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు ఆయన తెలిపారు. బీట్ అధికారులు పవన్, సురేష్, బద్రి, శంకరప్ప, డ్రైవర్ రవీందర్ ఉన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోకపోతే పథకాలు కట్



రాజంపేటలో పర్యటిస్తున్న తహసీల్దార్ జగదీశ్వర్

రాజంపేట (భిక్కనూరు) : రాజంపేట మండల కేంద్రంలోని వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం తహసీల్దార్ జగదీశ్వర్ శనివారం ఇంటింటా తిరుగుతు అవగాహన కల్పించారు. ఆయన వెంట ఈవోపీఆర్‌డీ అనంతరావు, సర్పంచ్ పుష్పదుర్గారెడ్డి, ఎంపీటీసీ గుర్రాల రవి, ఉపసర్పంచ్ అమ్ము నాగరాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు ఉన్నారు.



మాచారెడ్డిలో మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మణ్

మాచారెడ్డిలో..

మాచారెడ్డి: మరుగుదొడ్లు నిర్మించుకోకపోతే ప్రభుత్వ పథకాలు అందవని మాచారెడ్డి ఎంపీడీవో కొండా లక్ష్మణ్ అన్నారు. శనివారం మండలంలోని బండరామేశ్వర్‌పల్లిలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ శంకర్, గ్రామస్తులు ఉన్నారు.

జెడ్పీటీసీ సభ్యుడికి సన్మానం



దోమకొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శనివారం బెంచీలను అందజేశారు. పట్టణానికి చెందిన జొన్నల రవి, బందం శ్రీనాథ్‌లు కళాశాలకు 20 బెంచీలను ఉచితంగా అందించారు. గతంలో కళాశాలకు ఉచితంగా బెంచీలను అందించిన జెడ్పీటీసీ మధుసూదన్‌రావ్‌ను సన్మానించారు. జెడ్పీటీసీ సభ్యుడు గంగ్ర మధుసూదన్‌రావ్, సింగిల్‌విండో చైర్మన్ నర్సారెడ్డి, ప్రిన్సిపల్ జైపాల్‌రెడ్డి, అధ్యాపకులు ముజాయిద్‌అలీ, సంతోష్‌రెడ్డి, శేషారావ్, వసంత్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

కోనాపూర్‌లో హరితహారం



మొక్క నాటుతున్న ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్

దోమకొండ: బీబీపేట మండలంలోని కోనాపూర్‌లో శనివారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ శివారులో మొక్కలను నాటారు. వర్షాలు కురుస్తున్నందున మొక్కలను నాటినట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయాగౌడ్, ఉపసర్పంచ్ గోపాల్, పంచాయతీ కార్యదర్శి ఇంతియాజ్ తదితరులున్నారు.

వర్షం కోసం పూజలు

భిక్కనూరు: వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా పండాలని కోరుతూ భిక్కనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాణాల అమృతారెడ్డి శనివారం శ్రీ సిద్ధరామేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేదబ్రాహ్మణులు సిద్ధగిరిశర్మ, రామగిరిశర్మ, రాజేశ్వరశర్మ ఆయనతో పూజలు చేయించారు. నాయకులు తక్కళ్ల రవీందర్‌రెడ్డి, సురేందర్, గంగారెడ్డిలు ఉన్నారు.



వర్షం కోసం పూజలు చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

ఇంటర్వ్యూ



నర్సమ్మ
ఐసీడీఎస్ సూపర్‌వైజర్
అంశం : అంగన్‌వాడీల పనితీరుపై..

భిక్కనూరు :

- మండలంలో ఎన్ని అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఇప్పటిదాకా ఉన్న విద్యార్థుల సంఖ్య ఎంత?
- మండలంలో 56 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. విద్యార్థుల సంఖ్య 837 మంది విద్యార్థులు అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్నారు.
- అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?
- అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నాం. పౌష్టికాహారం అందజేస్తున్న విషయం పై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాం.
- వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై స్పందన?
- ప్రజలను చైతన్య వంతులను చేస్తున్నారు. ఈనెల చివరిలోగా వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తున్నాం.
- భిక్కనూరు మండలంలో ఎన్ని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి ?
- మండలంలో ఒక అంగన్‌వాడీ టీచర్ పోస్టు, హెల్పర్ పోస్టులు నాలుగు ఖాళీ ఉన్నాయి. భిక్కనూరులో అంగన్‌వాడీ టీచర్, భిక్కనూరు, రామేశ్వర్‌పల్లి, ర్యాగట్లపల్లి, తిప్పాపూర్ గ్రామాల్లో హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి



దోమకొండ: మండలంలోని సంఘమేశ్వర్ గ్రామంలో శుక్రవారం రాత్రి కుక్కల దాడిలో ఆరు గొర్రెలు మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. గొర్రెల మందపై కుక్కలు దాడిచేయగా ఈసంఘటన జరిగిందన్నారు. గ్రామానికి చెందిన పెద్ద మల్లయ్య, బోడపట్ల రమేష్, బైకరి పెద్ద నర్సయ్య, బోడపట్ల నర్సయ్యకు చెందిన 6 గొర్రెలు మృతిచెందగా, మరో నాలుగు గొర్రెలకు గాయాలైనట్లు వారు వివరించారు.

మదర్‌థెరిస్సా జయంతి

మాచారెడ్డి: మదర్‌థెరిస్సా 107వ జయంతిని శనివారం సోమారంపేటలో ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అజీజ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నారాయణ, ప్రవీణ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నర్సింహారెడ్డి, గంగారాం, మల్లేశ్, రాజ్‌కుమార్ ఉన్నారు.

నోట్‌పుస్తకాల పంపిణీ



మాచారెడ్డి : మండలంలోని పాల్వంచమర్రి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లైఫ్ ఎన్‌జీవో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు నోటు పుస్తకాల ను అందజేశారు. పాఠశాల టీచర్ శివలింగం మాట్లాడారు. సీఆర్‌పీ కాశీదాస్, లైఫ్ ఎన్‌జీవో సభ్యులు బాలప్రసాద్, మహేశ్, రాజు, టీచర్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy.

జనరల్ స్టడీస్
ఎకానమీ
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్‌హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగదత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్సీ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2



N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh 4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble



BANK POs, Clerks & Groups

8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
జీహెచ్ఎస్.

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.

పదో తరగతి మ్యాథమెటిక్స్ ప్రత్యేకం

అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1 నుంచి 7 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్-1గా, 8 నుంచి 14 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్-2గా పేర్కొన్నారు.

పేపర్-1:

1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 7. నిరూపక రేఖాగణితం.

పేపర్-2:

8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు- ఛేదన రేఖలు; 10. క్షేత్రమితి; 11. త్రికోణమితి; 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.

అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు - వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు-రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు-రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు-సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు-సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలుపెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ఫ్లాంక్షన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo	b	o	o	t	i	e	s	i	g
bridge	b	a	h	u	v	a	q	n	o
forest	a	h	i	p	p	o	m	e	e
finger	s	t	e	k	c	i	r	c	l
dragon	m	e	f	i	n	g	e	r	c
bicycle	d	r	a	g	o	n	w	v	y
cricket	i	b	r	i	d	g	e	l	c
booties	z	m	d	s	a	n	w	s	i
	l	p	f	o	r	e	s	t	b



దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్ళాలి. దారి చూపండి




చుక్కలు కలపండి.. రంగులు వేయండి



మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి





దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.

అమెరికాలో సరస్సుల్లో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది



చేరదీసి.. అన్నంపెట్టి..

- అనాథను అక్కున చేర్చుకున్న గ్రామస్తులు
- చెట్టు నీడన గుడారం వేసి వైద్యం చేయించిన వైనం..

నిజాంసాగర్(జుక్కల్): ఏ కన్నతల్లి బిడ్డో... యాడ నుంచి వచ్చాడో.. ఆ మర్రిచెట్టే అన్నీ అయ్యాయి.. వానకు తడుస్తూ ఎండలో ఎండుతూ.. అనారోగ్యానికి గురైన ఈ అనాథను ఆదుకున్నారు నిజాంసాగర్ మండల కేంద్రానికి చెందిన స్థానికులు.. మండల కేంద్రానికి సమీపంలో ఉన్న ఓ మర్రిచెట్టు కింద కొన్నాళ్లుగా ఓ అనాథ సేదదీరుతున్నాడు. మతిస్థిమితం లేని అభాగ్యుడు స్థానికులు పెట్టింది తింటూ అక్కడే ఉండసాగాడు. కాని మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు పూర్తిగా తడిసిన అతడు శనివారం సొమ్మసిల్లి అక్కడే పడిపోయాడు. గమనించిన స్థానికులు కొందరు అతడికి వైద్యం చేయించారు. మర్రిచెట్టు కిందే గుడారం వేశారు. దుస్తులు మార్చి, అన్నం పెట్టి ఆదుకున్నారు. మేమున్నామంటూ ఆ అనాథకు అక్కున చేర్చుకున్నారు.


మతిస్థిమితం కోల్పోయిన అనాథకు సపర్యలు చేస్తున్న స్థానికులు

ఎంఆర్ వ్యాక్సిన్‌పై నిర్లక్ష్యం వద్దు



బోధన్ టౌన్ (బోధన్): ప్రాణాంతకరమైన వ్యాధులు తట్టు, రెబెల్లాను నివారించడానికి 9 నెలల నుండి 15 ఏళ్ల పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించడంలో తల్లిండ్రులు నిర్లక్ష్యం చేయరాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి ఆలేన్‌సీ అన్నారు. శనివారం పట్టణంలోని లపు అంగన్‌వాడీ కేంద్రాల్లో, పాఠశాలలో ఎంఈఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రపంచంలోని ఆరు దేశాలను మిజిల్స్, రుబెల్లా వ్యాధులు పట్టి పీడీస్తున్నాయని అన్నారు. జిల్లా ఆరోగ్యశాఖ ఎడ్యుకేటెడ్ వేణుగోపాల్, డిప్యుటీ డీఎంహెచ్‌వో విద్యా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారిని అయేషాసిద్దిఖీ, సిబ్బంది ఉన్నారు.

‘పాల’ కోసం పాట్లు

- తగ్గిన పాడి పశువులు
- తప్పని ఇబ్బందులు


సదాశివనగర్‌లో పాల కోసం వరుసలో నిలబడ్డ ప్రజలు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): వీరంతా ఇక్కడ నిలబడింది ఎరువుల కోసమో.. విత్తనాల కోసమో అనుకుంటే మీరు పొరబడినట్టే.. వీరంతా క్యూకట్టింది పాల కోసం.. నిజమే.. సదాశివనగర్ మండల కేంద్రంలో నిత్యం ప్రజలు పాలకోసం ఈ విధంగా వరుసలో నిలబడి పాలు కొనుక్కోవాల్సి వస్తోంది. దీనికి కారణం గ్రామంలో పూర్తిగా పాడిపశువుల సంఖ్య పడిపోవడమే. గ్రామంలో ఉన్న కొద్ది పాడిపశువుల నుంచి వస్తున్న పాలే ఈ గ్రామ ప్రజలకు ఆధారమవుతున్నాయి. పాలప్యాకెట్లతో అనర్థాలు వస్తున్నాయని ప్రజలు ఎక్కువగా పాడిపశువుల పాలకే ప్రాధాన్యతనివ్వడంతో పాలకు కొరత ఏర్పడుతోంది. ప్రతిరోజూ ఉదయం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు పాల కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది.

18 ఏళ్లు నిండిన మహిళలందరికీ బతుకమ్మ చీరలు


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి) : బతుకమ్మ పండుగకు గ్రామాలు, మున్సిపాలిటిల్లో చీరల పంపిణీకి పౌరసరఫరాల, గ్రామీణాభివృద్ధి మండల అధికారులతో సమన్వయం చేసి లబ్ధిదారులకు అందేట్లు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ అన్నారు. శనివారం సాయంత్రం బతుకమ్మ చీరల పంపిణీ పై కలెక్టర్, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. అర్హులైన వారికి రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఇతర గుర్తింపు కార్డుల ద్వారా సెప్టెంబర్ 18, 19, 20వ తేదీల్లో పంపిణీ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జేసీ సత్తయ్య, డీఆర్‌డీఏ చంద్రమోహన్‌రెడ్డి, సీపీవో శ్రీనివాస్, కామారెడ్డి ఆర్డీవో శ్రీను, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జనహిత ఫిర్యాదుకు తక్షణ పరిష్కారం

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి) : జనహిత ఆన్‌లైన్ నమోదు కేంద్రానికి వచ్చిన ఫిర్యాదులపై ఆరోగ్యశ్రీ అధికారులు వేగంగా స్పందిస్తున్నారు. శనివారం వచ్చిన ఒక ఫిర్యాదుకు వెంటనే ఆరోగ్య శ్రీ కార్డును అందజేశారు. నస్రూల్లాబాద్ మండలానికి చెందిన మచాలేబాబా ఆరోగ్య శ్రీ కార్డు కోసం దరఖాస్తు చేయగా కార్డును మంజూరు చేసి జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, జేసీ సత్తయ్యల ద్వారా అందజేశారు.

ఏడాది చివరికల్లా ‘భగీరథ’ నీళ్లివ్వాలి

- వ్యవసాయ శాఖ మంత్రి పోచారం
- ‘మిషన్ భగీరథ’పై హైదరాబాద్‌లో సమీక్ష
- పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎంపీ, ఎమ్మెల్యేలు

సాక్షి, కామారెడ్డి:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులను వేగవంతం చేసి ఈ ఏడాది చివరికల్లా ఇంటింటికీ నీటినందించాలని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించి భగీరథ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆవాస ప్రాంతాల అవసరాలకు తగినంత సామర్థ్యంతో కూడిన


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పోచారం

ఉపరితల నీటి ట్యాంకులను నిర్మించడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

పైప్‌లైన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, గ్రామాల్లో ఇంట్రా విలేజ్ పైపులైన్లు, నల్లాల బిగింపు పనులు త్వరితగతిన జరగడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది చివరికల్లా పనులు పూర్తయితే కొత్త ఏడాదిలో ఇంటింటికీ తాగునీటిని అందజేయడానికి వీలవుతుందన్నారు. పనులను పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారన్నారు. అందుకే సమీక్ష జరుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్యేలు హన్మంత్ సింధే, షకీల్, జీవన్‌రెడ్డి, గణేశ్‌గుప్తా, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో వర్షాలు బాగాపడ్డాయి

- సగటు కంటే అధిక వర్షపాతం
- కలెక్టర్ సత్యనారాయణ
- కళ్యాణి, సింగితం ప్రాజెక్టులను పరిశీలించిన కలెక్టర్


కళ్యాణి ప్రాజెక్టును పరిశీలిస్తున్న కలెక్టర్

ఎల్లారెడ్డి: జిల్లాలో సగటు కంటే అధిక వర్షపాతం కురిసిందని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. శనివారం కళ్యాణి ప్రాజెక్టును కలెక్టర్ పరిశీలించారు. గేట్లకు గ్రీసింగ్, ఆయిల్ లేకపోవడంపై నీటి పారుదల శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపామని నీటి పారుదల శాఖ అధికారి దత్తాత్రి తెలుపగా మొదట గ్రీసింగ్ ఆయిల్ కోసం ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. జిల్లాలో వర్షాకాలం సీజన్‌లో 1,760 సె.మీ వర్షం కురవాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో సాధారణ వర్షపాతం 1,320 సెంటీ మీటర్లు కురవాల్సి ఉండగా 1,370 సెంటీ మీటర్ల వర్షపాతం కురిసిందన్నారు. శనివారం రాత్రి జిల్లాలో అత్యధికంగా మాచారెడ్డి, సదాశివనగర్‌లలో 11సె.మీ వర్షం కురిసిందన్నారు. గాంధారి మండల గుజ్జుల్ తండాకు చెందిన దేవిసింగ్ వాగులో కొట్టుకు పోయి మృతి చెందడంతో ప్రభుత్వం తరపున రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరైందన్నారు. కళ్యాణి ప్రాజెక్టు గ్రీసింగ్, ఆయిల్ కోసం రూ.2లక్షలు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎల్లారెడ్డి ఆర్డీవో దే వేందర్ రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులు, గిర్దావార్ వెంకట్‌రెడ్డి ఉన్నారు.

సూచికలు ఏర్పాటు చేయాలి

నిజాంసాగర్(జుక్కల్): జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాణ, ఆస్తినష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సత్యనారాయణ సూచించారు. మిషన్ కాకతీయ పనులు చేపట్టిన చెరువులు, కుంటలవద్ద, ప ర్యాటక ప్రదేశాల వద్ద ప్రమాద సూచికబోర్డులను తప్పని సరిగా ఏర్పాటు చేయాలని రెవెన్యూ, నీటిపారుదలశాఖలను ఆదేశించారు. నిజాంసాగర్ మండలం సింగితం రిజర్వాయర్ వరద గేట్ల ద్వారా విడుదలవుతున్న నీటిని శనివారం ఆయన పరిశీలించారు. ఎగువ నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో, నీటి మట్టం, గేట్ల పరిస్థితిని తెలుసుకున్నారు. సింగితం రిజర్వాయర్ వద్ద పర్యాటకు లు, సిబ్బంది అవసరాల నిమిత్తం భవనాన్ని నిర్మించడానికి ప్రతిపాదనలు సి ద్ధం చేయాలన్నారు. బాన్సువాడ ఆర్డీవో రాజేశ్వర్, నీటిపారుదలశాఖ డిప్యూటీ ఈఈ దత్తాత్రి, తహసీల్దార్ నాగరాజుగౌడ్, ఏఈలు శివ, బాసిద్‌లున్నారు.



బాన్సువాడ: మండలంలోని తిర్మలాపూర్ రోడ్డు అధ్వానంగా మారింది. వర్షపు నీటికి బురదమయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రోడ్డుపై నుంచి వెళ్లాలంటే అష్టకష్టాల పాలవుతున్నారు. రోడ్డును వెంటనే సీసీగా మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.



వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9951907862 9705346578

కొలువుదీరిన లంబోదరుడు



బాన్సువాడ టౌన్: మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న వాసవీమాత చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు



పాతబాన్సువాడలో ప్రతిష్ఠాపనకు తరలుతున్న వినాయకులు



బీర్కూర్‌లో పూజలందుకుంటున్న గణనాథుడు

బాన్సువాడ టౌన్: పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో లంబోదరుడు మండపాళ్లల్లో కొలువుదీరాడు. పట్టణంలోని పాత బాన్సువాడ సంగమేశ్వర చౌరస్తా నుంచి పెద్ద ఎత్తున లంబోదరులను మండపాళ్లకు తరలించారు. అలాగే బాన్సువాడ టౌన్: వినాయక చవితి సందర్భంగా శుక్రవారం బాన్సువాడలో శ్రీ వాసవీ మాత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక త్రిమూర్తి ఎంటర్‌ప్రైజెస్ వద్ద మట్టి గణపతులను పంపిణీ చేశారు.

బీర్కూర్: బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల్లోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ప్రతీ ఇంట్లో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి కుడుములు, ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పించారు.

న్యూస్ బాక్స్

వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలి



బీసీ గురుకుల పాఠశాలలో సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

బీర్కూర్: బీసీ గురుకుల పాఠశాల, కస్తూర్బా పాఠశాల, బీసీ బాలుర వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ నరేష్ రాథోడ్ అన్నారు. శనివారం ఆయా వసతి గృహాలకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఆయన సూచించారు.

లారీ బోల్తా: త్రుటిలో తప్పిన ప్రమాదం



బీర్కూర్: నస్రుల్లాబాద్ మండలం నెమ్లి బ్రిడ్జి వద్ద శనివారం లారీ అదుపు తప్పి బోల్తా పడటంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. ఏపీ13డబ్ల్యూ6978 నంబర్ గల లారీ పాత సామాను తీసుకుని బోధన్ నుంచి చేగుంటకు వెళ్తుండా నెమ్లి వద్ద బ్రిడ్జి చిన్నదిగా ఉండడంతో అర్ధరాత్రి అదుపు తప్పి బోల్తా పడింది. డ్రైవర్ సురక్షితంగా బయట పడ్డాడు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

గంగమ్మ గుడి నిర్మాణానికి భూమిపూజ



మాట్లాడుతున్న పోచారం సురేందర్‌రెడ్డి

బీర్కూర్: మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో గంగమ్మ గుడి నిర్మాణానికి శుక్రవారం టీఆర్‌ఎస్ నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. చెరువుల కట్టపై గంగమ్మ గుడి నిర్మాణానికి మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి సీడీపీ నుంచి రూ.3లక్షల నిధులు విడుదల చేశారన్నారు. అలాగే గుడి నిర్మాణం కోసం బీర్కూర్ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సతీశ్ రూ.50 వేలు విరాళం ప్రకటించడం హర్షణీయమన్నారు. అంతకు ముందు చించోలి గ్రామంలో సీసీ డ్రైయినేజీ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగొండ, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంస్థ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సాయిబాబ, చందు, హన్మంతు, పుల్లెని బాబురావు, దండు గంగాధర్, గోపాల్ పాల్గొన్నారు.

బస్ డిపో ఎదుట కార్మికుల దీక్ష

బాన్సువాడ టౌన్: బాన్సువాడ డిపో కండక్టర్లకు, డ్రైవర్లకు పనిభారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష శనివారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా టీఎంయూ డిపో కార్యదర్శి గిరిధర్ మాట్లాడుతూ బాన్సువాడ–నిజామాబాద్ రూట్‌లో ప్రతి రోజు 4 ట్రిప్పుల డ్యూటీ చేసే కార్మికులకు గతంలో స్పెషల్ లీవ్ ఇచ్చేవారని, ప్రస్తుతం 8 గంటల పని చేస్తున్నప్పటికీ ఓటీగా మారుస్తున్నారని అన్నారు. దీక్షలో టీఎంయూ నాయకులు రాములు, రహీం, గంగారం, సుభాష్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో జోరుగా వర్షం



కోనాపూర్ చెరువు అలుగుపై నుంచి పొర్లుతున్న నీరు

బాన్సువాడ టౌన్: బాన్సువాడ ప్రాంతంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి వాగులు, చెరువులు నిండుకుండాలా మారాయి. వర్షాకాలం ప్రారంభంలో చెరువుల్లో నీరు లేకపోవడం ఖరీఫ్‌లో బోర్లు వద్ద, చెరువుల కింద, ఎత్తిపోతల పథకాల కింద వరి నాట్లు వేశారు. రాత్రి నుంచి తెల్లవారుజామున వరకు కురిసిన వర్షానికి మండలంలోని పలు చెరువులు నిండుకుండల్లా మారాయి. మండలంలోని కోనాపూర్, బాన్సువాడ కల్కి చెరువు, దేశాయిపేట్, సోమేశ్వర్ చెరువులు నిండుకుండల్లా మారాయి. చెరువుల అలుగులపై నుంచి నీరు పారుతుంది.

లోకల్ వాయిస్

జీవనోపాధిని కోల్పోతాం



బాన్సువాడ: పట్టణంలోని పీతిరికుంట సమీపంలో 50 ఏళ్లుగా షెడ్లు వేసుకొని, చిన్న వ్యాపారాలు చేసుకుంటున్నాం. మేం ఈ చిన్న షెడ్లలోనే వ్యాపారాలు చేసుకొంటూ జీవనోపాధిని పొందుతున్నాం. వీటిని తొలగిస్తే రోడ్డున పడతాం. అందరూ సహకరించి మాకు షెడ్లు వేయడానికి అనుమతించాలి. 50 ఫీట్లు దాటాక షెడ్లు వేసుకుంటాం. రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా వీటిని తొలగిస్తున్నారు. మమ్మల్ని ఆదుకోవాలి.

బలరాం, చిరు వ్యాపారి

వెండితెర



బాన్సువాడ

ఫిదా :
మహేశ్వరి (బాన్సువాడ)
జయ జానకి నాయక: వెంకటేశ్వర 11.15, 2.15, 6.15, 9.15

జుక్కల్

ఫిదా : పరమేశ్వరి (బిచ్కుంద),
ఫిదా : వెంకటేశ్వర(పిట్లం) 11.15, 2.15, 6.15, 9.15

కొలువుదీరిన గణనాథులు



నిజాంసాగర్: గణనాథుడిని పూజిస్తున్న భక్తులు



బిచ్కుంద: మట్టి గణపతులు అందిస్తున్న పోమయప్ప స్వామి



పిట్లం: మట్టి వినాయక విగ్రహాలను అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు



మద్నూర్‌లో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న భక్తులు


నిజాంసాగర్: జుక్కల్ నియోజకవర్గవ్యాప్తంగా శుక్రవారం వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించారు. ఊరూరా గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించారు. నిజాంసాగర్ మండల కేంద్రంతో పాటు బంజపల్లి, మహమ్మద్‌నగ ర్, గున్కుల్, నర్వ, బూర్గుల్, తుంకిపల్లి, కొమలంచ, గాలీపూర్, ముగ్ధుంపూర్, సింగితం, శేర్‌ఖాన్‌పల్లి, హసన్‌పల్లి, సుల్తాన్‌నగర్, మాగి, గోర్గల్, వడ్డేపల్లి, మల్లూర్, జక్కాపూర్, నర్సింగ్‌రావ్‌పల్లి, మంగ్లూర్, ఆరేపల్లి, ఆరేడ్, బ్రహ్మణపల్లి, మర్‌పల్లి, లింగంపల్లి గ్రామాల్లో వినాయకచవితి ఉత్స వాలు వైభవంగా జరుపుకున్నారు.

బిచ్కుంద: మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడుదామని బాన్సువాడ ఆర్డీవో రాజేశ్వర్, బిచ్కుంద బండయప్ప పఠం పీఠాధిపది శ్రీసోమయప్ప స్వామి అన్నారు. శుక్రవారం బిచ్కుందలో ఆర్డీవో మట్టి గణపతులను భక్తులకు అందించారు. రాజుల్లా సర్పంచ్ అశోక్ పటేల్, టీఆర్ఎస్ నాయకులు రమేష్ శెట్కార్ పాల్గొన్నారు.

పిట్లం: మండల కేంద్రంలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులు పంపిణీ చేశారు. అలాగే మండల కేంద్రంలో వైశ్య సంఘం భవనం, శాంతినగర్, నేతాజీనగర్, చేనేత కార్మికుల సంఘం, ఫ్రెండ్స్ యూత్, యువజన సంఘాల సభ్యులు విద్యుత్ దీపాళతో వైభవంగా మండపాలు ఎర్పాటు చేసి గణనాథులను ఏర్పాటు చేశారు.

మద్నూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి పండగను వైభవంగా నిర్వహించారు. సలాబత్‌పూర్‌లోని అష్టముఖి వినాయకుడి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్-కాపర్ వైర్ చోరీ



పిట్లం: మండల కేంద్రం సమీపాన వ్యవసాయ భూములలో గల రెండు ట్రాన్స్‌ఫార్మర్‌ల నుంచి దుండగులు శుక్రవారం రాత్రి ఆయిల్-కాపర్ వైర్‌ను దోంగలించారు. పిట్లం గ్రామానికి చెందిన రైతులు హన్మప్ప, సిద్దప్ప వ్యవసాయ పోలాల వద్ద పంటసాగు విదుత్ సౌకర్యం కోసం వేల వ్యయంతో ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేసుకున్నారు. దుండగలు వాటిని ధ్వంసం చేసి విలువైన సామగ్రిని ఎత్తుకెళ్లారు. విషయం తెలిసిన విద్యుత్ శాఖ ఏఈ నాందేవ్ పిట్లం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాం అని అన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కమిటీలు

రెంజల్: గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సాయరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కందకుర్తి గ్రామంలో శనివారం నిర్వహిం చిన సమావేశంలో గ్రామంలోని 5 బూత్‌లకు కమిటీలను ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు.

‘టీకాపై అనుమానాలు పెట్టుకోవద్దు’



బిచ్కుందలో టీకాలు వేస్తున్న ఆరోగ్య సిబ్బంది



బీర్కూర్: బొమ్మన్‌దేవ్‌పల్లి పాఠశాలలో వ్యాక్సిన్ ఇస్తున్న వైద్య సిబ్బంది

బిచ్కుంద: మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌పై ప్రజలు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని తహసీల్దార్ గోవర్ధన్, వైద్యుడు శ్రీనివాస్ గుప్తా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం, ఫత్లాపూర్ పాఠశాలలో విద్యార్థులకు రుబెల్లా టీకాలు ఇచ్చారు. అధికారులు పాల్గొని విద్యార్థులకు తల్లిదండ్రులకు టీకాలపై అగాహన కల్పించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో టీకాలు వేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయిబాబా, ఎంఈవో బాబురావు, పాటశాల చైర్మన్ కలీంపటేల్, ఖయ్యూం, టీఆర్ఎస్ మైనారిటీ మండల అధ్యక్షుడు శేక్‌హుసేన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పిట్లం: మండలంలోని కారెగాం, గోద్మగాం, రాంపూర్, గౌరారం గ్రామాల్లో శనివారం వైద్యులు విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా వైద్యుడు నరేందర్ మాట్లాడుతూ ప్రాణాంతకమైన మీజిల్స్, రుబెల్లా వ్యాధులను ఈ వ్యాక్సిన్ అరికడుతుందని అన్నారు. వైద్యులు నాగయ్య, శివకుమార్, వైద్య సిబ్బంది, ఆయ గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు పిల్లలకు టీకాలు వేశారు.

బాన్సువాడ టౌన్: చిన్న పిల్లలకు సోకే తట్టు-రుబెల్లా వ్యాధుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోనాపూర్ ఉపసర్పంచ్ రాజేశ్వర్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కోనాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తట్టు-రుబెల్లా వాక్సినేషన్ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్పవతి, ఉపాధ్యాయులు బసంత్, పవన్, నవీన్, దత్తు, విఠల్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎంఆర్ టీకాలు

బీర్కూర్: చిన్న పిల్లలకు సోకే తట్టు-రుబెల్లా వ్యాధుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైద్య సిబ్బంది సత్యనారాయణ అన్నారు. శనివారం నసూర్లబాద్ మండలంలోని బొమ్మన్‌దేవ్‌పల్లి అంగన్‌వాడీ విద్యార్థులకు తట్టు-రుబెల్లా వాక్సినేషన్ ఇచ్చారు. మండల వైద్య అధికారుల పర్యవేక్షణలో ఆరోగ్య కార్యకర్తలు ఎంఆర్ టీకాలు వేస్తున్నారని సూచించారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

బిచ్కుంద: వ్యక్తిగత మరుగుదొడ్లను కట్టుకోవడానికి లబ్ధిదారులు ముందుకురావాలని ఎంపీడీవో సాయిబాబా అన్నారు. శనివారం ఫత్లాపూర్ గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించారు. నిర్మించిన వెంటనే బిల్లులు చెల్లిస్తామని ఆయన పేర్కొన్నారు.

ఇంటర్వ్యూ



రాజేశ్వర్, ఆర్డీవో, బాన్సువాడ

అంశం : రోడ్డు వెడల్పు పనులు

బాన్సువాడ:

● పట్టణంలో రోడ్డు వెడల్పు పనుల పరిస్థితి ఏంటి ?

■ బాన్సువాడలో సెంటర్ పాయింట్ నుంచి ఇరువైపులా 50 ఫీట్ల మేర రోడ్డును వెడల్పు చేస్తున్నాం. వెడల్పు పనులు పూర్తయిన వెంటనే సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణపు పనులు ప్రారంభమవుతాయి.

● గతేడాది కాలంగా పనులు కొనసాగుతున్నాయి కదా?

■ రోడ్డువెడల్పు చేస్తేనే ఇతర పనులు చేయడానికి వీలుంటుంది. అందుకే ఆలస్యమైనా పనులు పక్కాగా సాగుతున్నాయి.

● పనుల్లో అధికారుల సమన్వయం లోపించిందా?

■ రోడ్డు వెడల్పు పనులు అన్ని శాఖల మధ్య సమన్వయంతోనే ముందుకు సాగుతాయి. ఆర్‌డబ్ల్యూఎస్, గ్రామ పంచాయతీ, ఆర్‌అండ్‌బీ, విద్యుత్ శాఖల అధికారుల పరస్పర సహకారం అవసరం.

● రోడ్డును ఎలా విస్తరిస్తున్నారు ?.

■ రూ.7కోట్లతో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. డివైడర్‌కు ఇరువైపుల 11 మీటర్ల సీసీ రోడ్డు, 2 మీటర్ల పైప్‌లైన్, 2 మీటర్ల డ్రెయినేజీని నిర్మిస్తున్నాం. సీసీ రోడ్డు నిర్మాణంతో ఇక ఇబ్బందులు ఉండవు. దీనికి తోడు డ్రెయినేజీ నిర్మాణంతో పారిశుధ్య సమస్య తీరుతుంది.

హలో సాక్షి..

నాగిరెడ్డిపేట : 97053 46576, ఎల్లారెడ్డి : 94402 87664, తాడ్వాయి : 97054 44067, గాంధారి : 94416 32758, సదాశివనగర్ : 97053 46556, లింగంపేట : 94416 31688 ఎల్లారెడ్డిరూరల్: 9441202643 రామారెడ్డి : 9493310996

సాక్షి కామారెడ్డి

మన ఎల్లారెడ్డి

ఆదివారం | ఆగస్టు | 27 | 2017





ఎల్లారెడ్డిరూరల్: మాచాపూర్ గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వీధి కుక్కలు విపరీతంగా పెరిగి పోవడంతో రోడ్డుపై నడవాలంటే భయ మేస్తోంది. గ్రామ పంచాయతీ అధికారులు వీధి కుక్కలను మట్టు బెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9705346576

న్యూస్ బాక్స్

కొనసాగుతున్న ఎంఆర్ వ్యాక్సినేషన్

లింగంపేట : ఒంటర్‌పల్లి, రాంపల్లి, ముంబోజిపేట, రాంపూర్, పోల్కంపేట, లింగంపేట గ్రామాల్లో శనివారం ఎంఆర్ వ్యాక్సినేషన్ వేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు సాయికుమార్ తెలిపారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు వారందరికి టీకాలు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. నేటి వరకు మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు టీకాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. వైద్య సిబ్బంది రాజేశ్వరీ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఎరువులు

తాడ్వాయి: మండల కేంద్రంతో పాటు దేమికలాన్ సింగిల్ విండో కార్యాలయాలలో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని సింగిల్ విండో చైర్మన్ సంజీవరెడ్డి, కిష్టారెడ్డి, కార్యదర్శులు సురెందర్‌రెడ్డి, సదాశివుడు తెలిపారు. యూరియా, 20–20 రకం ఎరువులు, పోటాష్ తదితర ఎరువులు పంపిణీకి సిద్దంగా ఉన్నాయన్నారు. ఈ సదావకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

గాంధారి: ఈ నెల 11న కామారెడ్డిలో శాంతియుతంగా అమర వీరుల స్ఫూర్తి యాత్ర చేస్తున్న విద్యార్థి నాయకులపై దాడి చేసిన టీఆర్‌ఎస్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని కామారెడ్డి జిల్లా తెలంగాణ విద్యార్థి పరిషత్ కార్యదర్శి నితిన్ శనివారం డిమాండ్ చేశారు. గుండాల్లా ప్రవర్తించి శాంతియుతంగా స్ఫూర్తి యాత్ర చేస్తున్న విద్యార్థులపై దాడి చేయడం అమానుషమని అన్నారు.

విద్యార్థులను చేర్పించండి

లింగంపేట: మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో మైనార్టీ విద్యార్థులను చేర్పించాలని పాఠశాల ప్రిన్సిపాల్ జయరాజ్ శనివారం కోరారు. 5వ తరగతిలో 21 సీట్లు, 6వ తరగతి 8, 7వ తరగతి 10 సీట్లు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



ఎల్లారెడ్డి: పూజలు చేస్తున్న చిన్నారులు



సదాశివనగర్: మండపం వద్దకు తరలుతున్న గణనాథుడు



తాడ్వాయిలో ఏర్పాటు చేసినమట్టి విగ్రహం

ఘనంగా వినాయక చవితి

నాగిరెడ్డి పేట/ గాంధారి /తాడ్వాయి/ ఎల్లారెడ్డి/సదాశివనగర్/ లింగంపేట/ రామారెడ్డి: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయకుడి ప్రతిమలను ఉదయం నుంచే యువకులు మండపాలకు తరలించారు. ప్రతీ ఇంటిలో వినాయకున్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. పెట్రోలింగ్ ముమ్మరం చేశామని పోలీసులు తెలిపారు. రాత్రి పది గంటలు దాటితే లౌడ్ స్పికర్ల బంద్ చేయాలని కోరారు.



నాగిరెడ్డిపేట: కొలువుదీరిన గణనాథుడికి పూజలు..



గాంధారి: విగ్రహం వద్ద భక్తులు



రామారెడ్డి : వినాయక విగ్రహం ఊరేగింపు..

"పోచారం' అభివృద్ధి ఏమైనట్టు?'

నాగిరెడ్డిపేట: పోచారం ప్రాజెక్టు నీటివిడుదల విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు చూపిన ప్రేమ పోచారం ప్రాజెక్టు అభివృద్ధిపై చూపితే బాగుంటుందని మండల రైతునాయకుడు బొల్లు నర్సింహారెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజాఐక్యవేదిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రాజెక్టు నుండి నీటివిడుదలకు అనుమతించిన కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రైతులపై ఏమాత్రం ప్రేమ ఉన్నా గతయేడు వరదల కారణంగా మునిగిన పంటలకు సంబంధించి నష్టపరిహారంతోపాటు ఇన్‌పుట్ సబ్సిడీ ఇప్పించాలన్నారు. పోచారం ప్రాజెక్టు అలుగు ఎత్తు 5 అడుగుల వరకు పెంచవచ్చని ఇరిగేషన్ అధికారులు గత ఫిబ్రవరిలో ఉన్నతాధికారులకు నివేదించిన



మాట్లాడుతున్న నాయకులు

ప్పటికీ ప్రాజెక్టు అభివృద్ధి గురించి ఎందుకు పట్టించుకోవడంలేదని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు జయరాజ్, బీజేపీ మండలాధ్యక్షుడు హన్మాండ్లు, బీజేవైఎం జిల్లాపాధ్యక్షుడు రవిగౌడ్, ప్రజా ఐక్యవేదిక నాయకులు నాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

సదాశివనగర్: మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలను శనివారం ఎంఈవో యోసెప్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎస్ఎంసీ చైర్మన్ సంజీవులు, హెచ్‌ఎం కోటేశ్వరీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

దోమల మందు పిచికారీ చేయాలి



ఎల్లారెడ్డిరూరల్: సాతెల్లి గ్రామంలో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. రోగాలు వ్యాపించే అవకాశాలు ఉన్నాయి. గ్రామ పంచాయతి అధికారులు స్పందించి దోమల నివారణ మందులను పిచికారి చేయాలి. **- కిష్టయ్య, సాతెల్లి**

దుస్తుల పంపిణీ

ఎల్లారెడ్డిరూరల్: విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన దుస్తులను సోమర్యాగడి తాండాలో విద్యార్థులకు శనివారం ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్ అందజేశారు. విద్యా కమిటి సభ్యులు అజ్మీరా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ ఉన్నారు.

ఆశ్రమంలో పూజలు

తాడ్వాయి: మండల కేంద్రంలోని శభరి మాత ఆశ్రమంలో శుక్రవారం ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారీ శంకరప్ప, గంగారెడ్డి , శంకర్ రావు, బాలురాజు, నర్సిములు, బాపురావు, వేణు, రాజు, తదితరులు పాల్గొన్నారు.



వెండితెర



ఎల్లారెడ్డి

లక్ష్మి టాకీస్:

నేనేరాజు నేనే మంత్రి

11.00, 2.00, 6.00, 9.00

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

లింగంపేట: మిద్దెమెట్టు దర్గా మూలమలుపు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. కోమట్‌పల్లి గ్రామానికి చెందిన వెల్పుల రవి స్వగ్రామం నుంచి ఎల్లారెడ్డికి వెళ్తుండగా దర్గావద్ద మూలమలుపుపై ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయినట్లు స్థానికులు తెలిపారు. రవికి తలకు తీవ్ర గాయాలై రక్తస్రావమైనట్లు తెలిపారు. 108 అంబులెన్సులో ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

1న సామూహిక సెలవు ఇవ్వండి



లింగంపేట: సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెడుతున్నట్లు మండల పరిషత్ ఉద్యోగులు తెలిపారు. సెలవు మంజూరు చేయాలని ఎంపీడీవో శంకర్‌రెడ్డికి సామూహిక సెలవు పత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్ఏఈఈ రాకేష్, జూనియర్ అసిస్టెంట్ మల్లేష్, కార్యదర్శులు రాజయ్య, శ్రీనివాస్‌గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భూముల వివరాల సేకరణ

లింగంపేట: పర్మళ్ల, బాణాపూర్ తదితర గ్రామాల్లో శనివారం రైతు సమగ్ర సర్వేలో భాగంగా రెవిన్యూ సిబ్బంది రికార్డులను పరిశీలించారు. భూములు క్రయావిక్రయాలు చేసిన వారి పేర్లపై రెవిన్యూ రికార్డుల్లో మార్పులు, చేర్పులు చేసినట్లు తెలిపారు. ఆర్ఐ గణేష్, వీఆర్‌వోలు రమేష్‌బాబు, సాయిలు, వీఆర్ఏలు, సర్పంచులు పాల్గొన్నారు.

రోడ్డుపై భారీ గుంత



లింగంపేట: భవానిపేట సమీపంలో కల్వర్టు ద్వంసమై రోడ్డుపై భారీ గుంత ఏర్పడింది. భవానిపేట నుంచి బాన్సువాడ వెళ్లే మార్గంలో రాత్రి కురిసిన వర్షాలకు కల్వర్టు కృంగిపోయి భారీ గుంత ఏర్పడింది. భవానిపేట నుంచి ముంబోజిపేట, కొండాపూర్, బాన్సువాడ వెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఈ మార్గంలో బస్సు రాకపోకలు నిలిచిపోవడంతో గ్రామాల ప్రజలకు ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి కల్వర్టుకు మరమత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

జోరుగా వానలు

సదాశివనగర్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గత రెండు రోజులుగా వానలు జోరందుకున్నాయి. మండల కేంద్రంలోని కొత్త చెరువు నిండడానికి సిద్ధంగా ఉంది. ధర్మారావ్‌పేట్ పెద్ద చెరువులోకి భారీ నీరు వచ్చి చేరడంతో చెరువు కట్ట తెగిపోయే ప్రమాదంలో ఉంది. తుక్కోజివాడి వాగు భారీ నీటితో ప్రవహిస్తోంది.

ప్రమాదకర పరిస్థితుల్లో పాఠశాలకు

నాగిరెడ్డిపేట : బొల్లారం గ్రామపంచాయతీ పరిధిలో పల్లెబొగడతాండకు చెందిన పలువురు విద్యార్థులు శనివారం ప్రమాదకర పరిస్థితుల్లో వాగును దాటి పాఠశాలకు వెళ్లారు. తాండ సమీపంలోని అటవిప్రాంతంలో కురిసిన వర్షానికి వరదనీటితో పొంగిన నిమ్మన్‌కుంటవాగు తాండ మధ్య నుండి ప్రవహిస్తూ దిగువన ఉన్న బొల్లారం చెరువులోకి చేరుతోంది. ఈ క్రమంలో తండా మధ్య నుండి వాగు ప్రవహిస్తుండడంతో అవతలి వైపు ఉన్న తాండవాసుల పిల్లలు ప్రమాదకర పరిస్థితుల్లో వాగును దాటుకొని బడికి వెళ్తున్నారు. అంగన్‌వాడి చిన్నారులు సైతం ప్రమాదకర పరిస్థితుల్లోనే వాగును దాటుతున్నారు. తాండలోని మహిళలు, వృద్ధులు సైతం అనేక ఇబ్బందులు పడుతూ వాగును దాటుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమ కష్టాలను తీర్చాలని వారు కొరుతున్నారు.

లింగంపేట: మండలంలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు భారీ వర్షం కురిసింది. 95.2 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైనట్లు ఆర్ఐ గణేష్ తెలిపారు. లింగంపేట పెద్దవాగు, లింగంపల్లి పాముల వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పోతాయిపల్లి, భవానిపేట, ఐలాపూర్, మెంగారం, లింగంపల్లి, కోమట్‌పల్లి, పోల్కంపేట తదితర గ్రామాల శివారులోని ఊరచెరువులు నిండుకుండలను తలపిస్తూ అలుగులపై నుంచి నీళ్లు ప్రవహిస్తున్నాయి.



సదాశివనగర్ : ధర్మారావ్‌పేట్ చెరువు తూము వద్ద కోతకు గురైన కట్ట



లింగంపేట: పొంగి ప్రవహిస్తున్న పెద్దవాగు

116.8 మిల్లీ మీటర్ల వర్షపాతం

సదాశివనగర్: మండలంలో శుక్రవారం నుంచి అడపాదడపా వర్షం కురుస్తుంది. శనివారం వరకు 116.8 మి.మీ వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ అమీన్‌సింగ్ తెలిపారు.

గాంధారిలో 80.4 మిల్లీ మీటర్లు..

గాంధారి: మండలంలో శుక్రవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. మండలంలో 80.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు తహసీల్దార్ ఎస్వీ లక్ష్మణ్ తెలిపారు. వాగులు, ఒర్రెలు పారుతున్నాయి.

చర్యలు తీసుకోవాలి

లింగంపేట : ఈ నెల 11న జేఏసీ చైర్మన్ కోదండరాం స్ఫూర్తి యాత్ర చేపట్టి కామారెడ్డి జిల్లాలో ప్రవేశించగా యాత్రను భగ్నం చేసి దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని టీజీవీపీ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి అల్లూరి ముదిరాజ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన లింగంపేట మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. దాడి చేసి 15 రోజులు గడిచినా నేటికి భాద్యులపై ఎందుకు చర్య తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్‌నాయక్‌పై దాడి చేసిన టీఆర్ఎస్ నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. సమావేశంలో అనిల్, రాజు, గణేష్, విఠల్, మోహన్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు

నీటిని పొదుపుగా వాడుకోవాలి



నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి

నాగిరెడ్డిపేట : పోచారం ప్రాజెక్టు నీటిని ఆయకట్టు రైతులు పొదుపుగా వాడుకోవాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి సూచించారు. మండలంలోని పోచారం ప్రాజెక్టు నీటిని శుక్రవారం ఆయన ప్రధాన కాలువలోకి విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులో నీటి మట్టం పూర్తి స్థాయికి చేరుకోనప్పటికీ ఆయకట్టురైతుల కొరిక మేరకు నీటిని దిగువకు విడుదల చేశామన్నారు. ఎల్లారెడ్డి ఏఎంసి చైర్మన్ వెంకట్రాంరెడ్డి, జడ్పీటీసీ నారాయణ, టీఆర్ఎస్ మడలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాంచందర్‌రెడ్డి, కిరణ్ కుమార్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు సిద్ధయ్య, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు ప్రభుగౌడ్, ఇరిగేషన్ డీఈఈ వెంకటేశ్వర్లు, ఏఈ కేశవరెడ్డితోపాటు పలుగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు రికవరీ చేయాలి

లింగంపేట: మండలంలోని ఆయా గ్రామాల్లో తీసుకున్న స్త్రీనిధి, బ్యాంకు లింకేజి రుణాలు వెంటనే రికవరి చేయాలని మహిళా సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు ఐకేపీ సీసీ మెహర్ సూచించారు. శనివారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా సంఘాలు బుక్ కీపింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యుల పిల్లలకు రూబెల్లా వ్యాక్సిన్ ఇప్పించాలని సూచించారు. సంఘాల సభ్యుల ఆధార్ నంబర్‌ను బ్యాంకు అకౌంట్‌లకు లింక్ చేసుకోవాలన్నారు. దీపం పథకం సిలిండర్లు, బతుకమ్మ చీరల గురించి చర్చించారు. ఏపీఎం శ్రీనివాస్, ఎంఎస్ అధ్యక్షురాలు ఇందిర, సభ్యులు బాగవ్వ, భాగ్యలక్ష్మి, సీసీలు గంగరాజం, కిషన్, రాజేశ్వర్, శ్రవణ్, స్వప్న, నజీర్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



ఏఎల్ఎన్ స్వామి, ఎక్సైజ్ సీఐ

అంశం : హరితహారం



ఎల్లారెడ్డిరూరల్:

- ఎల్లారెడ్డి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఎన్ని మండలాలు ఉన్నాయి.
- ఎల్లారెడ్డి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, లింగంపేట, గాంధారి మండలాలు ఉన్నాయి.
- సర్కిల్ పరిధిలో ఎన్ని ఈత మొక్కలను నాటేందుకు ప్రణాళికను రూపొందించారు.
- సర్కిల్ పరిధిలో 94 వేల ఈత మొక్కలను నాటేందుకు ప్రణాళికను రూపొందించాం.
- సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు ఎన్ని ఈత మొక్కలను నాటారు.
- సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు 76 వేల ఈత మొక్కలను నాటాం.
- సర్కిల్ పరిధిలో ఎన్ని ఈత వనాలు ఉన్నాయి.
- సర్కిల్ పరిధిలో 56 ఈత వనాలు ఉన్నాయి.
- ఈత వనాలలో ఎన్ని మొక్కలు ఉన్నాయి.
- ఈత వనాలలో 24 వేల మొక్కలు ఉన్నాయి.

సాక్షి
ఆదివారం | ఆగస్టు | 27 | 2017

Weekend

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయని, ఈ నేపథ్యంలో మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించి, సెల్ఫీ తీసి పంపాలని సాక్షి కోరింది. దీంతో సాక్షి చేపట్టిన ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చింది. రెండు జిల్లాల వాసులు కొందరు తమ ఇళ్లల్లో, మండపాల్లో మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించారు. పర్యావరణ హిత గణపయ్యలనే పూజించారు.

మట్టి గణపతికే జై కొట్టారు

సింధు,గంగస్థాన్ 1, నిజామాబాద్



రాజేశ్ కన్నా, సుభాష్ నగర్, నిజామాబాద్

ధనుంజయ్, చౌట్‌పల్లి, కమ్మర్‌పల్లి

రవీందర్‌నాయక్, బొగ్గులకుంట తండా, మం. పిట్లం

నల్ల గణేశ్ గుప్త ఫ్యామిలీ,కమ్మర్‌పల్లి

మంజీర స్కూల్, మహ్మద్ నగర్, మం. నిజాంసాగర్

జెడ్పీహైస్కూల్, అమ్రాద్, మాక్లూర్

కృష్ణ, ఆదిత్య, కరణ్, వాజిద్‌నగర్, బిచ్కుంద

సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ విద్యార్థులు, అయిలాపూర్, మం.నందిపేట

గ్రీష్మ, శ్రీష్మ, విద్యానగర్ కాలనీ, కామారెడ్డి

ఇండిపెండెన్స్ యూత్, తల్వేద

దయానంద్, న్యాయవాది, లలిత్ నగర్, నిజామాబాద్

రోహిత్, రక్షిత్, నిజామాబాద్

జి నరేష్, నందిపేట

దూదం రవి, కోటగల్లీ, నిజామాబాద్



రామాంజనేయులు, రామేశ్వర్‌పల్లి, మం. భిక్కనూర్

నాగరాజు, నిజాంసాగర్

రెడ్డి సంఘం, తాడ్వాయి

జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు, అర్గుల్

బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు, పోచంపాడ్

నిజాంసాగర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

భానుతేజ, మోతె, మం. వేల్పూర్

సునీల్ కుమార్, అశోక్ నగర్, నిజామాబాద్

ప్రశాంత్, అక్బర్ నగర్, రుద్రూర్ మండలం

శ్రేయన్, పద్మశాలి హైస్కూల్, చంద్రానగర్, నిజామాబాద్

వైష్ణవి, శ్రీజ, వైనవి, ఇశాన్, బొబ్బిలి వీధి, నిజామాబాద్

డి రాము



రాంరెడ్డి, అశోక్‌నగర్, కామారెడ్డి

ఆదిత్య, అఖిల, వెంకటేశ్, విఘ్నేశ్ కోటగల్లీ, నిజామాబాద్

జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు, మత్తమాల, మం. ఎల్లారెడ్డి

ఇగో రైడర్స్ యూత్, ఉప్‌లూర్, మం. కమ్మర్‌పల్లి

జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు, తుజాల్‌పూర్, మం. బీబీపేట్

కుర్మ సందీప్ కుమార్, పెర్కిట్, మండలం ఆర్మూర్

వేదశ్రీ, రవిచరణ్, భానుచరణ్,శ్రావ్య, కామారెడ్డి

గారిపల్లి గంగాధర్ ఫ్యామిలీ, భీమ్‌గల్

ప్రవీణ్, విద్యానగర్, కామారెడ్డి

శ్రీహరి, సంతోష్ నగర్, వర్ని రోడ్

ఫ్రెండ్స్ వెల్ఫేర్ యూత్, హసకొత్తూర్, కమ్మర్‌పల్లి

శ్రీకాంత్, బాబన్న, అయిలాపూర్, నందిపేట్

శ్రీ మారుతి గణేశ్ మండలి, మామిడిపల్లి, మం. ఆర్మూర్

బాల్‌రాజు, దుర్గారావ్, బాన్సువాడ